RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



19 మార్చ్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:247

## వర్గీకరణ సమస్యకు శాసనసభ శాశ్వతమైన పరిష్కారం చూపించింది

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** షెడ్యూల్డు కులాల రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచాలన్న ప్రతిపాదనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రిజర్వేషన్లను పెంచడానికి సహేతుకమైన విధానం పాటించాల్సి ఉన్నందున 2026 జనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఆ జనాభా నిష్పత్తి మేరకు ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు.

మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో ప్రవేశపెట్టిన 'షెడ్యూల్డు కులాల రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్' బిల్లుపై ముఖ్యమంత్రి మాట్లాడారు. రిజర్వేషన్లను పెంచడంతో పాటు దామాషా ప్రకారం గ్రూపు 1, 2, 3 కేటగిరీల వర్గీకరణ బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

ప్రస్తుత రిజర్వేషన్లను పెంచాలంటే సహేతుకమైన విధానం పాటించాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కలు మాత్రమే అధికారికంగా అందుబాటులో ఉన్నాయి. చట్టపరంగా ఎలాంటి చిక్కులు ఎదురుకాకుండా రిజర్వేషన్లు పెంచాలంటే కేంద్ర ప్రభుత్వం కనుక 2026 జనాభా లెక్కలు చేపడితే ఆ జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి వీలవుతుంది" అని వివరించారు.

షెడ్యూల్డు కులాలకు మరింత ప్రయోజనం చేకూర్చే విషయంలో ప్రభుత్వం పారదర్శకమైన కార్యాచరణ చేపడుతుందని, ఇలాంటి విషయాల్లో భేషజాలు లేకుండా అందరినీ సంప్రదించి వారి అభిప్రాయాల మేరకు ముందుకు వెళుతామని వివరించారు.

షెడ్యూల్డు ఉప కులాల వర్గీకరణ బిల్లు కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియకు శాసనసభ పార్టీలు రాజకీయాలకు అతీతంగా పూర్తి స్థాయిలో మద్దతు పలికినందుకు సభ్యులందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వర్గీకరణ సమస్యకు శాసనసభ శాశ్వతమైన పరిష్కారం చూపించడం ఒక చారిత్రాత్మకమైన సందర్భంగా అభివర్ణించారు.

వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. కృష్ణమాదిగ తో పాటు చాలా మంది 30, 35 ఏండ్లపాటు జరిగిన వర్గీకరణ పోరాటంలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వడం, ఆ కుటుంబాల్లో విద్యావంతులుంటే రాజీవ్ యువ వికాసం పథకం కింద చేయూతనందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఎస్సీల్లో రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ జరగాలని 2004 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం, ఆ తర్వాత జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ నియామకం, ఆ కమిషన్ నివేదిక, తదుపరి అంశం సుప్రీంకోర్టుకు చేరడం వంటి ఎస్సీ వర్గీకరణ అంశంలో చోటుచేసుకున్న సంఘటనల పరిణామ క్రమాన్ని ముఖ్యమంత్రి వివరించారు.

పజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఎస్సీ శాసనసభ్యులందరూ ఒక కమిటీగా ఢిల్లీ వెళ్లి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తమ వాదనను బలంగా వినిపించడం, సుప్రీంకోర్టు తీర్పు వెలువడటం, ఆ వెంటనే వంద శాతం అమలు చేస్తామంటూ శాసనసభలో ప్రకటన చేసిన పరిణామాలను వివరించారు.

సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో దామోదర రాజనర్సింహ గారు, శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ గారు, ధనసరి అనసూయ సీతక్క , లోక్ సభ సభ్యుడు డాక్టర్ మల్లు రవి తో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు, ఆ ఉపసంఘం సూచన మేరకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ నియమాకం, కమిషన్ పనిచేసిన విధానం, నివేదిక వంటి అంశాలన్నీ ముఖ్యమంత్రి సభలో వివరించారు.

కమిషన్ 59 ఎస్సీ కులాలను 3 గ్రూపులుగా విభజించడం, సామాజిక, విద్య, ఆర్థిక పరంగా పూర్తిగా వెనుకబడిన వర్గాలను గ్రూప్ 1 కింద 15 ఉపకులాలను పరిగణలోకి తీసుకుని వారికి 1 శాతం రిజర్వేషన్, మధ్యస్థంగా లబ్దిపొందిన కులాలను గ్రూపు 2 కింద 18 ఉపకులాలను పరిగణలోకి తీసుకుని వారికి 9 శాతం రిజర్వేషన్, గణనీయంగా ప్రయోజనం పొందిన కులాలను గ్రూపు 3 కింద పరిగణిస్తూ వారికి 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని సిఫారసు చేసిన అంశాలను తెలియజేశారు.

ఈ అంశంపై శాసనసభ చర్చలో పాల్గొన్న సభ్యులకు, పార్టీలకు ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాసన మండలిలో రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు

### పెంచుతూ రెండు వేరు వేరు బిల్లులు శాసన మండలిలో ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్

### హైదరాబాద్మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణ ఉద్యమ సమయంలో మన ఆకాంక్షలు తెలంగాణ ఏర్పడితే బడుగు బలహీన వర్గాలకు మనం ఆనాడు మన నాయకురాలు సోనియాగాంధీ చెప్పడం జరిగింది.

తెలంగాణ ఏర్పడితే ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

వెనుకబడిన తరగతులు ఈ దేశ ప్రజాస్వామ్యం లో వెన్నె ముఖ లాంటి వారు వెన్నెముక ఉంటే మనిషి ఏవిధంగా బలంగా ఉంటారో ఆయా వర్గాలను బలోపేతం చేసుకోవడానికి రాహుల్ గాంధీ భారత్ జోడోయత్ర సందర్భంగా ఈ దేశంలో కుల గణన జరగాలని చెప్పారు.

జిత్న అజాధి ఉత్నె ఇస్సేదారి అంశాన్ని చెప్పిన సందర్భంలో దేశంలో ఈ డిమాండ్ ను పార్లమెంట్ వేదికగా, వివిధ రాష్ట్రాల్లో గళాన్ని వినిపిస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మా పార్టీ అధ్యక్షుడు సహచర మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి కలిసి దేశానికి ఆదర్శంగా ఉండేలా షెడ్యూల్ 9 లో చేర్చే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలి.

2017 లో అప్పటి టీఆర్ఎస్ 37 శాతం ప్రతిపాదనలు చేయడం జరిగింది

చట్టాల్లో ఉన్న అప్పటి పరిస్థితుల కారణంగా అది రాలేదు.

2019 జనవరి 12 న ఈ డబ్ల్యూ ఎస్, రిజర్వేషన్ల కోసం 50 శాతం రిజర్వేషన్లు కాబ్ ఎత్తివేస్తూ 103 రాజ్యాంగ సవరణ చేయడం జరిగింది.

రాష్ట్రంలో కూడా ఇందిరా సహని ఇతర కేసుల్లో రాష్ట్రంలో కూడా ప్రామాణిక సర్వే ద్వారా లెక్కలు వేసి డెడికేటెడ్ కమిషన్ బీసీ కమిషన్ వేసింది.

150 ఇళ్లకు ఒక ఎన్యుమారెటర్ ను వేయడం జరిగింది, వారికి 10 మందికి ఒక పరిశిలకుడిని పెట్టీ

లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగుల తో ఈ సర్వే చేయడం జరిగింది.

పూర్తి సమాచారంతో సభలో బిల్లు పెట్టడం జరిగింది

ప్రధాన ప్రతిపక్ష నాయకులు బలహీన వర్గాల వ్యక్తి సోమవారం శాసన సభలో 42 శాతం రిజర్వేషన్లు పెంపు ఏకగ్రీవంగా బిల్లు అందించుకున్నం

బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, ఎంఐఎం అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయితమిళనాడు లో రాజ్యాంగ సవరణ 76 ద్వారా 68 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.తమిళనాడును ఆదర్శంగా తీసుకుని ముందుకు పోదాంరాజకీయంగా భిన్న అభిప్రాయాలు ఉండచ్చు

దేశానికి రోల్ మోడల్ గా ఈ బిల్లు ఉంటుంది.

రాహుల్ గాంధీ జిత్నా అధాబి ఉత్నా ఇస్సెదారి అన్నారు

ఈ బిల్లు సింగిల్ వాయిస్ తో ఢిల్లీకి పంపిస్తా.

కేంద్ర మంత్రులు నాయకులు అందరూ సానుకూలంగా ఉండేలా మనమంతా ఉండాలి

ఈ బిల్లు పెట్టగానే మా పని అయిపోయిందని మేము అనడం లేదు.

ముఖ్యమంత్రి సోమవారం సభలో చెప్పారు ప్రధాన మంత్రి కలుస్తాం

ప్రతిపక్ష నాయకుడు వంద మంది ఎంపీలు ఉన్నారు.హరీష్ రావు కూడా సభలో చెప్పారు రాజ్యసభలో మా సభ్యులు కూడా బలంగా వినిపిస్తారు అని చెప్పారు.

అందరం కలిసి ఢిల్లి వెళ్లి కలుస్తాం మద్దతు కొరతాం

కాంగ్రెస్ ప్రతిపాదనను అన్ని పార్టీలు అంగీకరిస్తున్నాయి.

ఇది కేంద్రం అంగీకరిస్తుంది

తెలంగాణ బిల్లు లోక్సభ

రాష్ట్రంలో ఉన్న మేధావులు ఈ బిల్లుకు మద్దతుగా ఉండాలి.

విద్యార్థి ఉద్యమం నుండి దీనికోసం పోరాడుతున్నాం బలహీన వర్గాల మంత్రిగా చారిత్రాత్మక నిర్ణయం.

ఒక ప్రతిపాదన చేసే అవకాశం నాకు వచ్చింది

బీజేపీ నాయకులు అన్ని పార్టీల నాయకులు ఢిల్లి కేంద్రంగా బిల్లు పాస్ చేసుకుందాం.

4 వ తేది వరకు పార్లమెంట్ ఉంది ప్రధాని కలుద్దాం

రాహుల్ గాంధీ ఇప్పటికే ఈ నినాదాన్ని ఎత్తుకున్నారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చట్టాన్ని చేసే అవకాశం ఇచ్చారు.

ఈ బిల్లు సహకరించి ఢిల్లి ప్రభుత్వానికి తమిళనాడు మాదిరి అందరం కలిసి పోదాం జల్లి కట్టు ఉద్యమం మాదిరి ఆమోదించుకుందాం.

9 వ షెడ్యూల్ బ్రహ్మ పదార్థం కాదు.. 50 శాతం రిజర్వేషన్లు డబ్ల్యూ ఎస్ కోసం కాబ్ ఎత్తివేశారు.

ప్రభుత్వానికి అందరూ సహకరించాలి అందరూ ఏకగ్రీవంగా ఆమోదించింది.

## మండలిలో కవిత వర్సెస్ పొన్నం




హైదరాబాద్, మార్చి 18 తెలంగాణ శాసన మండలిలో తులం బంగారం అధికార, విపక్షాల మధ్య మాటల మంటలు రేపింది. తెలంగాణ మహిళలను మోసం చేశామని స్వయంగా ప్రభుత్వం అంగీకరించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. మహిళా వ్యతిరేక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సిఎం దురుసుగా మాట్లాడడమే కాకుండా ఈ రోజు స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయబోమని చెప్పడమేంటంటూ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ కళ్యాణమస్తు పథకం. ఈ పథకంలో భాగంగా పెండ్లి సందర్భంగా ఆడపిల్లలకు రూ. లక్ష రూపాయల డబ్బుతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. అయితే ఎప్పటి నుంచి మీరు చెప్పిన తులం బంగారం ఇస్తారని శాసన మండలిలో కవిత ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకూ జరిగిన వివాహాలకు కూడా తులం బంగారం ఇస్తారా అని మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కవిత. కవిత ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ.. కళ్యాణమస్తు పథకాన్నిఅమలు చేసే ఆలోచన లేదని తెలిపారు. దీంతో ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో జరిగిన తులం బంగారం రచ్చపై బయటకు వచ్చిన తరువాత కవిత మీడియాతో మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలతో రెచ్చిపోయారు. కాంగ్రెస్ మెనిఫెస్టో చిత్తుకాగితమని తేలిపోయిందని, ప్రజలను, ముఖ్యంగా మహిళలను మోసం చేయడానికే ఇష్టానుసారం కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చి,ఇప్పుడు చేతులెత్తేస్తున్నారని విమర్శించారు.సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని పదే పదే అన్నారు, కానీ అవన్నీ అబద్దాలేనని శాసన మండలి సాక్షిగా తేలిపోయిందన్నరు కవిత. కళ్యాణమస్తు పథకమే కాకుండా మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న హామీ, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్న హామీలు అమలుపై అనుమానాలు నెలకొన్నాయని తెలిపారు. ప్రభుత్వ వైఖరి చూస్తే మహిళలను చిన్నచూపు చూస్తున్నట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు తప్పకుండా బుద్ధిచెబుతారని హెచ్చరించారు. మరోవైపు తెలంగాణలో మిర్చి పంటకు రూ. 25 వేలు కనీస మద్ధతు ధర ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిర్చి ధరలు పడిపోయి రైతులు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడానికి నిరసనగా సహచర బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతో కలిసి ఎమ్మెల్సీ కవిత శాసన మండలి ఆవరణలో ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎండు మిర్చి దండలను మెడలో వేసుకొని ఎమ్మెల్సీలు వినూత్నంగా నిరసన తెలియజేశారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. నాఫెడ్, మార్క్ ఫెడ్ వంటి సంస్థ ద్వారా ప్రభుత్వమే మిర్చి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పసుపు పంటకు కూడా రూ. 15 వేల మేర కనీస మద్ధతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు. సుగంధ ద్రవ్యాల బోర్డు పరిధిలోకి మిర్చి పంటను కూడా తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్నికోరారు

## బీఆర్ఎస్ కు సీతక్క కౌంటర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మార్చి 18 బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుపై బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతల తీరు అపరిచితుడు సినిమాలా కనిపిస్తుందని సెటైర్లు వేశారు. ఉదయం రాము.. రాత్రి రేమోగా మారినట్లుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి ఉందన్నారు. ఉదయం పూట రిజర్వేషన్ల పెంపు బిల్లుకు సంపూర్ణ మద్దతూ ప్రకటించిన బిఆర్ఎస్ సాయంత్రం కాగానే సన్నాయి నొక్కులు నొక్కుతోందన్నారు. ఈటెల రాజేందర్ పైన కోపంతో ముదిరాజులకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణనకి బీఆర్ఎస్ మొదటి నుండి వ్యతిరేకమే. పదేళ్లు అధికారంలో ఉండి మైనార్టీ, ఎస్టీ రిజర్వేషన్లను పెంచలేదు. ఎన్నికల సమయంలో అధికారం కోల్పోయే ముందు ఎస్టీ రిజర్వేషన్లను పెంచినట్లు డ్రామా చేశారు. దివంగత ప్రధానులు రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారు. కానీ అలాంటి నేతలు రిజర్వేషన్లకు వ్యతిరేకమని బీఆర్ఎస్ అవాస్తవాలు ప్రచారం చేస్తోంది. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో కులగణన చేపట్టాం. దానిపై ముందుకు సాగుతున్నాం. అన్ని రకాల న్యాయ నిపుణులు సలహాలు సూచనలు తీసుకున్న అనంతరం తెలంగాణలో కులగణన చేశాం' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.బీఆర్ఎస్ తో పాటు బిజెపి వాళ్ళు ఇది సాధ్యం కాదని అంటున్నారు. బీసీ రిజర్వేషన్ సాధ్యం కాదని మొన్న ఈటెల రాజేందర్ మాట్లాడుతూ అన్నారు. అంటే బీజేపీ నేతలు ముందే ప్రిపేర్ అవుతున్నారు. జనాభా ప్రాతిపదికన బడుగు బలహీనర్గాలకు అవకాశం కల్పించాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీ కుల గణన చేపట్టిన కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఎన్డీయే ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు.

### ప్రధాని మోదీకి రేవంత్ లేఖ

తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లును కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. తెలంగాణ శాసనసభ సోమవారం నాడు బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లును ఆమోదించింది. ఈ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాశారు. రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, కానీ అది కేంద్రం పరిధిలో ఉందని.. చట్ట సవరణ బాధ్యత కేంద్రానిదే అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. బీసీలకు విద్య, ఉద్యో, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలన్నది తెలంగాణ ప్రభుత్వం ఉద్దేశం అని చెబుతున్నారు. దీనిపై ప్రధాని మోదీని కలిసి బీసీలకు న్యాయం చేయాలని రేవంత్ రెడ్డి కోరనున్నారు. ఈ మేరకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని కోరుతూ ప్రధానికి రేవంత్ లేఖ రాశారు. రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం ఆమోదముద్ర వేయాలి. లేకపోతే రిజర్వేషన్ అమలు చేయడం వీలుకాదు.

ప్రజాబలం

19 మార్చ్ 2025 బుధవారం

# ఆశలు రేకెత్తిస్తున్న అంతరిక్ష అంతర్జాలం

మన దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అందించడానికి జియో, ఎయిర్ టెల్ టెలికాం సంస్థలు ఎలాన్ మస్క్ కంపెనీకి చెందిన స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరం ఉంది. మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన ఇంటర్నెట్ అందించాలంటే ప్రస్తుత సాంప్రదాయ ప్రోటోకాల్‌తో సాధ్యం కాదు. దీనికి పరిష్కారంగా ఉపగ్రహ ఆధారిత ఇంటర్‌నెట్ మాత్రమే! ఎందుకంటే దీనికి టవర్స్, కేబుల్స్ అవసరం ఉండదు. మనం ఇప్పుడు ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్‌లో కొంచెం మోడిఫికేషన్ చేసి ఈ శాటిలైట్ ఇంటర్నెట్ పొందవచ్చు. ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేని మారుమూలలో ఉన్న గిరిజన ప్రాంతాలకు ఇంటర్‌నెట్ అందుబాటులోకి వస్తుంది. అలాగే నిత్యం ప్రయాణాలు చేసేవారికి వ్యాపార సంబంధిత సమాచారాన్ని పొందడానికి, గ్రామీణ ప్రజలు అన్నిరకాల ప్రభుత్వ సేవలు పొందడానికి, అధిక వేగవంతమైన ఇంటర్నెట్ అవసరమయ్యే వ్యక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, నిర్మాణ పనులు, సాంకేతిక సమస్యల కారణంగా అంతరాయాలకు గురయ్యే భూసంబంధమైన భౌతిక అడ్డంకులకు ప్రభావితం కాదు. సవాళ్లతో కూడిన వాతావరణాలలో, అత్యవసర సమయాల్లో కూడా నిరంతరాయంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని ఆస్వాదించవచ్చు. ఆర్థిక అభివృద్ధి, విద్య, కమ్యూనికేషన్‌ను ప్రోత్సహించడంలో సాయపడుతుంది. స్థిరమైన కనెక్టివిటీ అవసరమైన సముద్ర, విమానయాన పరిశ్రమలలో కూడా ఉపగ్రహ ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది. భూమి చుట్టూ తిరుగుతున్న ఉపగ్రహాలపై ఆధారపడే ఒక రకమైన ఇంటర్నెట్ కనెక్షన్. సర్వీస్ ప్రొవైడర్లు ఇంటర్నెట్ సిగ్నల్స్ ఉపగ్రహానికి పంపిస్తారు. అవి డిష్ ద్వారా వినియోగదారులకు చేరుతాయి. అయితే ఇది మనం అనుకున్నంత సులభం కాదు. వీటికి ఎంతో సాంకేతికతతోకూడిన ఉపగ్రహాలు అవసరం. భూమధ్యరేఖకు 22,300 మైళ్ల ఎత్తులో ఉన్న జియోస్టేషనరీ ఉపగ్రహంతో తగు పరికరాల సహాయంతో భూమిపై నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్ (నాక్) అని పిలువబడే ప్రదేశంనుండి డేటాను ప్రసారం చేసి స్వీకరించవలసి ఉంటుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ సేవ సాధారణంగా వ్యక్తిగత వినియోగదారులకు భూస్థిర ఉపగ్రహాల ద్వారా అందించబడుతుంది.ఇవి సాపేక్షంగా అధిక డేటా వేగాన్ని అందిస్తాయి. కొత్త ఉపగ్రహాలు సెకనకు 506 మెగాబిట్స్ వరకు డౌన్‌స్ట్రీమ్ డేటా వేగాన్ని సాధించడానికి 'క్యు' (కెయు) బ్యాండ్‌ని ఉపయోగిస్తాయి. అంతరిక్షంలో ఒక నిర్దిష్ట బిందువు వద్ద ఉపగ్రహాన్ని భూమి నుండి కదలకుండా కనిపించే కక్ష్యలో ఉంచడం వలన ఉపగ్రహం భూమిచుట్టూ ఒక కక్ష్యను ఖచ్చితంగా 24 గంటల్లో పూర్తి భ్రమణం చేస్తుంది. ఉపగ్రహం ద్వారా పంపబడిన సమాచారం కాంతి వేగంతో అంటే సుమారు సెకనుకు 1,86,000 మైళ్ళతో నాలుగు సార్లు ప్రయాణించాలి. అంటే కంప్యూటర్ నుండి ఉపగ్రహానికి, ఉపగ్రహం నుండి నాక్ లేదా ఇంటర్నెట్‌కు, అక్కడ నుండి ఉపగ్రహానికి, చివరకు ఉపగ్రహం నుండి కంప్యూటర్‌కు తిరిగి వెళ్ళాలి. ఈ మొత్తం ప్రయాణాన్ని పూర్తి చేయడానికి పట్టే సమయాన్ని జాప్యం అంటారు. ఇది దాదాపు అర సెకను. ఉపగ్రహ ఇంటర్నెట్ వేగం సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ లేదా ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్‌ల వలే వేగంగా ఉండకపోవచ్చుగానీ భూమి మీద చాలా ప్రాంతాన్ని కవర్ చేస్తుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రధాన లోపాలలో ఒకటి జాప్యం. ఇది వినియోగదారు పరికరం అంతరిక్షంలో ఉపగ్రహం మధ్య డేటా సిగ్నల్‌లను ప్రసారం చేయడంలో ఆలస్యాన్ని సూచిస్తుంది. సంకేతాలు భూమి, ఉపగ్రహాల మధ్య చాలా దూరం ప్రయాణించాలి. ముఖ్యంగా జియోస్టేషనరీ ఎర్త్ ఆర్బిట్ (జియో) ఉపగ్రహాలతో గుర్తించదగిన జాప్యాలు ఏర్పడతాయి. బ్యాండ్‌విడ్త్ పరిమితులు ఇంటర్నెట్ కనెక్షన్ సామర్థ్యం, వేగాన్ని ప్రభావితం చేస్తాయి. వర్షం, మంచు, ఇతర వాతావరణ పరిస్థితులు సిగ్నల్ ప్రసారానికి అంతరాయం కలిగించవచ్చు. దీని వలన సిగ్నల్ నష్టం లేదా డేటా రేట్లు తగ్గుతాయి. ఉపగ్రహాలకు స్పష్టమైన లైన్- ఆఫ్-సైట్ ఉన్న ప్రాంతాలలో ఉపగ్రహ ఇంటర్నెట్ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. ఇది జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలలో లేదా అడ్డంకిగా ఉండే భూభాగాలు ఉన్న ప్రాంతాలలో సవాలుగా ఉంటుంది. ఈ పద్ధతిలో ఇంటర్నెట్ కోసం వేలాది ఉపగ్రహాలను ప్రయోగించడం వల్ల అంతరిక్ష శిథిలాలు ఢీకొనే అవకాశం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఉపగ్రహాలు జామింగ్, హ్యాకింగ్, ఇతర సైబర్ దాడులకు గురవుతాయి. ఇవి ఇంటర్నెట్ కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఉపగ్రహాల విస్తరణల సంఖ్య పెరగడం వలన పరిమిత రేడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రం కోసం పోటీ తీవ్రమవుతుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అమలు చేయడానికి అయ్యే అధిక వ్యయం లాంటివి పరోక్షంగా వినియోగదారు అనుభవాన్ని ప్రభావితం చేస్తాయి.కార్యాచరణ అడ్డంకులను కలిగిస్తాయి. వీటిని అధిగమించడానికి ఉపగ్రహ ఇంటర్నెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి డిజిటల్ అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి వినూత్న పరిష్కారాలు, నియంత్రణ అమరిక సాంకేతిక పురోగతులు అవసరం. జాప్యాన్ని నివారించి ఇంటర్నెట్ వేగం విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు చిన్న మరింత కాంపాక్ట్ పరికరాలను వినియోగదారులకు అందిస్తున్నారు. వీటికి మోడెమ్, వైర్‌లెస్ రౌటర్, నెట్‌వర్క్ కేబుల్‌తో మాత్రమే అవసరం. భవిష్యత్తులో ఇది చౌకగా అందించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తాయని ఆశిద్దాం.

# విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## కుక్కకాటుకు గురైన బాలికకు పరామర్శ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -18(ప్రజా బలం ప్రతినిధి)**కుక్క కాటుకు గురై, గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిన్నబోనాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని గొట్టేముక్కల సువర్ణ పై వీధి కుక్క దాడి చేసి గాయపర్చింది. దీంతో విద్యాలయం సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆ విద్యార్థినిని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని జిల్లా కలెక్టర్ మంగళవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని సూచించారు. విద్యార్థినికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఆమె తల్లితండ్రులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు.అనంతరం ఆసుపత్రిలోని వార్డులను, బ్లడ్ బ్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేషెంట్లతో మాట్లాడి, వైద్య సేవల తీరుపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో అలసత్వం ప్రదర్శించకుండా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు సమగ్ర సమాచారం ఇవ్వండి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారుల స్థలం క్షేత్రస్థాయి పరిశీలన



**వేములవాడ, మార్చి -18(ప్రజాబలం నియోజకవర్గ ప్రతినిధి)**ఎల్.ఆర్.ఎస్.2020 దరఖాస్తుదారులు సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం అగ్రహారం పరిధిలోని అజెన దెవలపర్స్ కు సంబంధించి శ్రీనివాస్ తన వెంచర్ లో మొత్తం 11 ఎకరాల 25 గంటల భూమి ఉండగా, దానిలో 117 ప్లాట్స్ చేసినట్లు, ఎకరం 06 గుంటలు పార్క్ కోసం వదిలినట్లు తదితర వివరాలతో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆ వెంచర్ ను కలెక్టర్, ఎల్ ఆర్ ఎస్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సందీప్ కుమార్ ఝా, కమిటీ సభ్యులు వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, పీఆర్, ఆర్ అండ్ బీ ఈఈలు, నీటి పారుదల శాఖ ఈఈ, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఏడీ ఎస్ఎల్ఆర్ వెంకట్ రెడ్డి, డీపీఓ, డీటీసీపీఓ అన్సార్ ఉన్నారు. ఆ వెంచర్ ను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా శాఖల ఆద్వర్యంలో సమగ్ర సర్వే చేసి, పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎల్పీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ నీటి సరఫరా పనులు చేపట్టాలి

## త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-18(ప్రజాబలం ప్రతినిధి)** వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ త్రాగు నీటి సరఫరా, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, సమస్యాత్మక ప్రాంతాలు , సమ్మర్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలను కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించే అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో తక్కువగా త్రాగునీరు అందుతున్న గ్రామాలు, భూగర్భ జలాలు తగ్గడం వల్ల అధికంగా పైప్ లైన్ నీటి పై ఆధార పడటం వంటి పలు కారణాలవల్ల నీటి ఇబ్బందులు వచ్చే ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను పకడ్బందీగా చేపట్టాలని, గ్రామాలలో వెంటనే చేపట్టాల్సిన చర్యల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.సిరిసిల్ల జిల్లాకు సంబంధించి మిడ్ మానేర్, అప్పర్ మానేర్ నుంచి త్రాగు నీరు వేములవాడ లోని గుర్రంవాని పల్లి 120 ఎం.ఎల్.డి, గంభీరావు పేట్ మండలంలోని కోలమడ్డి 7 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి 300 ఆవాసాలు ( 271 రూరల్, 29 అర్బన్) నీటి సరఫరా జరుగుతుందని అన్నారు.

వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా లోని 75 జనావాసాలలో కొన్ని ప్రాంతాలలో త్రాగు నీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.మండలంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రైవేట్ పంప్, బోరు బావులను హైరింగ్ కు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు వచ్చే ప్రాంతాలను గుర్తించి అక్కడ స్థానికంగా ఇతర నేటి సరఫరా సోర్స్ లను గుర్తించాలని అన్నారు.ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, వేములవాడ సిరిసిల్ల పట్టణాలలో త్రాగునీటి



అక్కడ వేరే మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృథాను నివారించాలని అన్నారు.సమస్యాత్మక ఆవాసాల పరిధిలో హ్యాండ్ పంపు, బోర్ బావులు వివరాలు సేకరించాలని అన్నారు. పబ్లిక్ వాటర్ సప్లై పరిధిలో మరమ్మత్తుకు గురైన పాత పంపుల మరమ్మత్తు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ గ్రిడ్ నుంచి అవసరమైన నీరు రాని పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈ ఈ లు జానకి శేఖర్ రెడ్డి డి రాము ఏఈలు ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు సమ్మయ్య అన్వేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే




**రాజన్న సిరిసిల్ల జిల్లా ,మార్చు-18(ప్రజాబలం నియోజకవర్గం ప్రతినిధి)**మంగళవారం రోజున తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ని సందర్శించి స్టేషన్ పరిసరాలు,స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న,నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు పరిశీలించి, పెండింగ్ కేసులపై అరా తీసి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నమోదు అయిన కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ ,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు.

# దొంగతనం చేసిన వ్యక్తి అరెస్టు

## జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 18, (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: అందోల్ మండల పరిధిలోని, ఎర్రారం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన, రాపోలు శేషారెడ్డి, ఫిబ్రవరి 7న, ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వివాహానికి వెళ్లారు. ఇదే అదును చూసిన గుర్తు తెలియని వ్యక్తులు, ఇంటికి తాళం వేయగా, తాళం బద్దలు కొట్టి, ఇంట్లోకి ప్రవేశించి, దాదాపు 8, తులాల బంగారం, 1,60,000, రూపాయలు దొంగిలించారని, బంధువుల ఇంటికి వెళ్లిన రాపోలు శేషారెడ్డి, ఫిబ్రవరి 7న, బంధువుల ఇంటికి వివాహానికి వెళ్లి తిరిగి ఫిబ్రవరి 14న, తన సొంత ఇంటికి రాగా, ఇంట్లో దొంగతనం జరిగిందని, బంగారం, కొంత నగదు పోయాయని జోగిపేట పోలీసులకు, ఫిర్యాదు చేయడంతో, పోలీసులు రంగంలోకి దిగి నిందితుని కోసం గాలిస్తుండగా, జోగిపేటలో మార్చి 16న, జోగిపేట పట్టణంలో అనుమానాస్పదంగా, బంగారం అమ్మడానికి, అనుమానంగా రోడ్డుపైన తిరుగుతుండడంతో పట్టణ (ఏఎస్ఐ ) ప్రసాద్, పోలీస్ సిబ్బంది, ఎర్రారం గ్రామానికి చెందిన, బాయ్ కాడి శ్రీశైలం,(24)ను పట్టుకొని విచారించగా, ఎర్రారంలో చోరీ తానే చేశానని, నిందితుడు అంగీకరించాడని, ఫోన్లో బెట్టింగ్ చేసుకుంటూ, ఈ దొంగతనాలకు పాల్పడుతున్నాడని, ఇతని వద్ద నుంచి,3,40. తులాల బంగారం, స్వాధీనం చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు జోగిపేట సీఐ అనిల్ కుమార్, పత్రికా సమావేశంలో తెలియజేశారు.

# వెంకట కాజా దర్గా అభివృద్ధికి కృషి

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 18( ప్రజాబలం )** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో, వట్టిపల్లి వెంకటకాజా దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి, అన్నారు, నిన్న సోమవారం వట్టిపల్లి మండల కేంద్రంలోని, వెంకట కాజా దర్గాలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో సీసీ రోడ్డుకు పూజా కార్యక్రమం చేపట్టి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా రమేష్ జోషి, మాట్లాడుతూ, వట్టిపల్లి మండలంలోని అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహకు, వట్టిపల్లి మండలం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అభిబుద్దెన్, దిగంబరావ్, మాజీ సర్పంచులు అశోక్ గౌడ్,సంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ కుతుబ్ మియా, సీనియర్ నాయకులు బసంతరావు, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్,నరసింహా గౌడ్, గౌస్, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ మటన్ అండ్ చికెన్ షాప్ యజమానుల సంఘం: బాలానగర్ సీఐతో సమావేశం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి




**కూకట్పల్లి (ప్రజబలం)మార్చ్ 18**:బాలానగర్లో నూతనంగా ఏర్పడిన మటన్ అండ్ చికెన్ షాప్ యజమానుల సంఘం సోమవారం బాలానగర్ సీఐ నర్సింహ రాజును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, సీఐ నర్సింహ రాజును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

అనంతరం, సంఘం అధ్యక్షుడు జహంగీర్ అధ్యక్షతన, సీఐ నర్సింహ రాజుతో సంఘం సభ్యులు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహ రాజు, షాపుల ఆవరణలో పరిశుభ్రత పాటించడం, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు యొక్క ప్రాముఖ్యత, ప్రభుత్వం ఆమోదించిన సరైన తూనికలు మరియు కొలత పరికరాలను మాత్రమే ఉపయోగించడం, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి ముఖ్యమైన సూచనలు చేశారు ఈ సమావేశంలో సంఘం సభ్యులు ఏండి. ఇక్రాముద్దీన్, ఏండి. నసీర్, ఏండి. సలీం, ఏండి. మాకబూల్, ఏండి. రఫీక్, ఏండి. అంజాత్, ఏండి. ఇలియాస్, ఏండి. ఖలీం, ఏండి. మునవార్, ఏండి. బాబా, ఏండి. సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడానికి ప్రధాన కారణం ఆర్ కృష్ణన్న పోరాట ఫలితమే... తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి(ప్రజబలం) మార్చ్ 18**:తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడానికి ప్రధాన కారణం గత ఐదు దశాబ్దాల పార్లమెంటు సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణన్న పోరాట ఫలితమే అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు కూకట్ పల్లి వాస్తవ్యులు తెల్ల హరికృష్ణ తెలిపారు. అసెంబ్లీలో బీసీ బిల్లు మీద చర్చ జరుగుతున్న సందర్భంగా గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మీదకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు పంచాయతీ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో కూడా రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ప్రవేశపెట్టారు ఈ తరుణంలో చట్టరూపం దాల్చే వరకు ప్రభుత్వం నియమ నిబద్ధతతో కృషి చేయాలని కోరారు అదే రకంగా బీసీ గురుకులాల బలోపేతం బీసీ సంక్షేమ హాస్టల్లో బలోపేతం కోసం రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయిస్తామన్నారు రేపు బడ్జెట్లో ఆ రకమైన కేటాయింపులు ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు బీసీ విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నాణ్యమైన కోచింగ్ అందించి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని బీసీ లీడర్ తెల్ల హరికృష్ణ తెలిపారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లు మెస్ బకాయిలకు రేపు బడ్జెట్లో నిధులు కేటాయించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.

# ఒకే భూమినీ మూడు సార్లు రిజిష్టర్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్.

**ఒకే రోజు రెండు సార్లు ఇంటి నెంబర్ తో...**
**అదే స్థలానికి ఇంకో సారి సర్వే నంబర్ తో**
**మున్సిపల్ రికార్డు లో ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ రిజిస్ట్రేషన్.**
**తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ లో అక్రమాల లీలలు ఆలస్యంగా వెలుగులోకి**
**తూప్రాన్ లో సర్వే నంబర్ 97/రు లోని 5 గుంటల భూమిని 12 గుంటలు గా చేసి 3 ఫేక్ డాకుమెంట్లు గా రిజిస్ట్రేషన్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ రాజ్ కుమార్.**
**ఆందోళన కు దిగిన బాధిత రైతు ..**
**సబ్ రిజిస్ట్రార్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి న్యాయం చేయాలంటున్న బాధిత రైతు బూర్గుల గోవర్ధన్ రెడ్డి.**
**అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో మాజీ సబ్ రిజిస్ట్రార్ జైలుకు వెళ్లిన ఘటన మరువక ముందే మరో ఘటన...**
**అక్రమాలకు అడ్డాగా మారిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం**







**గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్, మార్చి, 18 ప్రజాబలం ప్రతినిధి :**-మెదక్ జిల్లా తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. ఒకే భూమిని మూడుసార్లు అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి మూడు ఫేక్ డాకుమెంట్లు తయారు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. తూప్రాన్ బైపాస్ లో సర్వే నంబర్ 97/రు లోని 5 గుంటల భూమిని 12 గుంటలు గా చేసి మూడు ఫేక్ డాకుమెంట్లు గా రిజిస్ట్రేషన్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ రాజ్ కుమార్. విషయం తెలుసుకున్న బాధిత రైతు గోవర్ధన్ రెడ్డి ఆందోళన చేశారు. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి న్యాయం చేయాలంటున్న బాధిత రైతు బూర్గుల గోవర్ధన్ రెడ్డి , అక్రమ రిజిస్ట్రేషన్ ల కేసులో తాజాగా మాజీ సబ్ రిజిస్ట్రార్ జైలుకు వెళ్లిన ఘటన మరువక ముందే మరో ఘటన వెలుగు చూడటం గమనార్హం. సబ్ రిజిస్ట్రార్ లో విచ్చలవిడిగా అక్రమాలు జరుగుతున్న జిల్లా సబ్ రిజిస్ట్రార్ పట్టించుకోకపోవడం పై స్థానిక ప్రజలు మండి పడుతున్నారు. తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారుతోంది. వివరాల్లోకి వెళ్ళితే..... మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి రావెల్లి గ్రామానికి చెందిన బూర్గుల వెంకటమ్మ కు పెద్దల ఆస్థి ద్వార సంక్రమించిన 97 రు సర్వే నంబర్ లో బైపాస్ రోడ్డు విస్తరణలో పోయిన భూమికి రెండు సార్లు నగదు చెక్కుల రూపంలో డబ్బులు పొందారు. మిగిలిన 4 గంటల భూమి ప్రొహిబిషన్ లో ఉంటే కలెక్టర్ ను సంప్రదించి క్లియరెన్స్ పొంది నాలా కన్వర్షన్ చేయించుకొని అట్టి స్థలానికి తూప్రాన్ మున్సిపల్ లో ఎం.అర్.రెడ్డి ధాబ హెూటల్ ఏర్పాటు చేసి 3-65/2/బి తో 25%ఞ%13 మరియు 75%ఞ%49 కొలతలతో డోర్ నెంబర్ పొంది 75%ఞ%49 ఒకటి, 77%ఞ%71.4 అధిక కొలతలతో రిజిస్ట్రేషన్ చేశారు. ఇది ఇలా ఉండగా అట్టి 4 గంటల భూమికి 2025 జనవరి 16న డోర్ నెంబర్ 3-65/2/బి తో 610 గజాల స్థలం ను బూర్గుల వెంకటమ్మ తన సొంత కొడుకు బూర్గుల పాపిరెడ్డి పేర డాక్యుమెంట్ నెంబర్ 158/2025 ద్వార గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. కాగా అదే రోజు డోర్ నెంబర్ 3-65/2/బి/పార్ట్ తో 245 గజాల స్థలం ను డాక్యుమెంట్ నెంబర్ 159/2025 తో బూర్గుల ఉపేందర్ రెడ్డి పేర సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. దీనితో ఉన్న భూమి కంటే రెండింతలు స్థలం రిజిస్ట్రేషన్ చేయించింది అనుకుంటే 2025 ఫిబ్రవరి 12వ తేదీన డాక్యుమెంట్ నెంబర్ 560/2025 తో బూర్గుల దేవేందర్ రెడ్డి పేర సర్వే నంబర్ 97రు ఓపెన్ ప్లస్ నాలుగు గంటలు సమామం 484 చదరపు గజాల స్థలం ను గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. దీనితో ఆమె పేర ఉన్న నాలుగు గంటలు ఉంటే దాదాపు 12 గంటలకు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారు. ఒకే స్థలానికి మూడు సార్లు రిజిస్ట్రేషన్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం బాధితులు ఆందోళనకు దిగారు. అక్కడ సబ్ రిజిస్ట్రార్ అందుబాటులో లేక పోవడంతో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ తో ఫోన్ లో జరిగిన విషయం తెలియజేసి ఎస్.అర్.ఓ పై శాఖా పరమైన చర్యలు తీసుకొని ఫేక్ డాక్యుమెంట్లు వెంటనే రద్దు చేయాలని పిర్యాదు చేశారు. అంతే గాకుండా ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన డాక్యుమెంట్ రైటర్ పై, రిజిస్ట్రేషన్ చేసిన, రిజిస్ట్రేషన్ చేయించుకొన్న అందరినీ కేసులో ముద్దాయిలుగా చేర్చి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి ఇలాంటి అక్రమాలు మరోసారి జరుగకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కోర్టు కేసు పనిపై ఈ రోజు సెలవులో వెళ్ళడం తో తిరిగి బుధవారం రోజు తిరిగి ఆందోళన చేస్తామని బాధితులు తెలిపారు. బాధిత రైతు బూర్గుల గోవర్ధన్ రెడ్డి తో పాటు బూర్గుల శేఖర్ రెడ్డి, గొల్ల పెంటయ్య యాదవ్, తుమ్మేట శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఆందోళన చేపట్టారు. బూర్గుల గోవర్ధన్ రెడ్డి కి న్యాయం జరిగే వరకు పోరాటం ఉధృతం చేసి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టి సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లుతామని తెలిపారు.

# గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా

**- పోటి పరీక్షలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నాం.**
**- హుజురాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన.**
**- కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకి తక్కువ**
**- ఎమ్మెల్సీ,విప్ గా ఉన్నప్పుడు హుజురాబాద్ కు వెయ్యి కోట్ల నిధులు ఏందుకు తీసుకురాలేదు?**
**- కౌశిక్ రెడ్డి పై తీవ్రస్థాయిలో మండిపడిన ప్రణవ్..**



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 18** రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు. వసతులపై ఆరా తీశారు.1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని,సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు.ఇదే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని,అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు. ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్ లో పట్టిన గతే హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు?ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం చేతకాక చేసేవారి మీద నిందలు వేస్తున్నడాని అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు.

# తప్పుడు సమాచారంతో ముప్పు

ఆధునిక టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. దాన్ని మంచికి వాడుకుంటే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు. చెడుకు వాడుకుంటే ఆ ఫలితాలన్నే ఎదుర్కోవాల్సి వస్తుంది. మానవ సంబంధాలు, సమాజ ప్రగతి, సామాజిక విలువలు, ఆర్థిక సమానతలతో మానసిక దృఢత్వాన్నిపెంపొందించుకున్నప్పుడే ఆధునిక టెక్నాలజీకి సార్థకత. కానీ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో నిజం చెప్పులేసుకోక ముందే- ఫేక్ న్యూస్ ప్రపంచాన్నే చుట్టేస్తుంది. అలా సామాజిక మాధ్యమాల్లో ఫేక్‌న్యూస్ శరవేగంగా వ్యాపిస్తూ పెత్తనం చెలాయిస్తుంది. భారత్‌లో అసత్య ప్రచారం డీప్ ఫేక్ వీడియోల (ప్రసిద్ధ వ్యక్తుల చిత్రాలు, వీడియోలను చూపుతూ, వారు చెప్పినట్లుగా తప్పుడు సమాచారాన్ని కృత్రిమమేధతో వ్యాప్తిచేయడం) సమస్య తీవ్రమవుతోంది. ఎంతలా అంటే తప్పుడు సమాచారమే నిజం అనే రీతిలో ప్రచారం చేయడం బాగా పెరిగిపోయింది. ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాలు ఇందుకు వేదికలవుతున్నాయి. ఫలానా కంపెనీల షేర్లలో పెట్టుబడులు పెడితే అధిక ప్రతిఫలం వస్తుందంటూ ప్రసిద్ధ వ్యాపారవేత్తలు, చివరకు ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారంటూ! రాజకీయ నాయకులు, సినిమా నటీనటులు, వ్యాపారవేత్తలు ఇలా అనేకమంది ప్రముఖులను అపఖ్యాతిపాలు చేసేలా! వారే చెప్పారనేలా సృష్టించబడతాయి. అంతేకాదు అబద్ధాల్ని నిజాల పక్కన నిర్భయంగా నిలబెట్టేస్తున్నారు. ఎవరికో, ఎవరితోనో అక్రమ సంబంధాలు అంటగడుతూ, మచ్చలేని వ్యక్తుల్ని కించపరుస్తారు. ఘన విజయాలు కూడా తేలికచేసి చూపడం, మాట్లాడడం పెరిగిపోతోంది. ఇలాంటి విపరీత ప్రవర్తనలు సామాజిక మాధ్యమాలకు వేదికగా మారుతున్నాయి. వ్యక్తుల సమూహమే సమాజం. వ్యక్తులు ఉన్నత స్థాయికి సామాజిక విలువలతో చేరు సమాజం ప్రగతి వైపు ప్రయాణిస్తుంది. ఎదుటి మనిషి ఓ ఎత్తుకు చేరుకున్నప్పుడు ఆ స్ఫూర్తితో మనం అంతటి స్థాయిని అందుకోవాలని ఆరాటపడడంలో తప్పులేదు. అలాంటి ప్రయత్నమేదీ లే(చేయ)కుండా బురద జల్లో, రాళ్లు విసిరో మనకంటే ఓ మెట్టు కిందికి లాగాలనుకోవడం ముమ్మాటికీ అనైతికం. ఇలాంటి తీరు సమాజానికి శ్రేయస్కరం కాదు. ఆధునిక టెక్నాలజీ సాయంతో రూపొందుతున్న ఫేక్, డీఫ్ ఫేక్ వీడియోలు, ఎఐ డీప్‌ఫేక్ వీడియోల ఫోటోలు మార్ఫింగ్‌తో ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు, సినీ తారల వ్యక్తిగత జీవితాలను బజార్ కీడ్చడంతో కుటుంబాలు మానసిక ఆవేదనకు లోనవుతున్నారు.సమాజాన్ని వక్రమార్గం పట్టిస్తున్నాయి. ఇలాంటి వేళ తక్షణమే వీటి నిరోధానికి మార్గాలు అన్వేషించాలంటూ ప్రభుత్వాలపై ఒత్తిడి అధికమవుతుంది. ఈ సమస్యపై ఐఎస్‌బి (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్), సైబర్ పీస్ అనే సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం అనేక వివరాలు వెలుగులోకి వచ్చాయి. అసత్య ప్రచారం 77.4% సామాజిక మాధ్యమాల ద్వారానే ప్రచారంలోకి వస్తోంది. అందులో ఎక్స్ ద్వారా 61%, ఫేస్‌బుక్ ద్వారా 34% అసత్య ప్రచారం ప్రజల్లోకి వెళ్తుంది. వార్తలు, సమాచారం కోసం సామాజిక మాధ్యమాలను చూస్తున్నవి నియోగదారుల సంఖ్య దాదాపు 74.89 శాతానికి చేరింది. అందులోనూ 68.21% మంది వీడియో సమాచారాన్ని ఇష్టపడుతున్నారు. తప్పుడు వార్తల ప్రభావానికి లోనయ్యే వారిలో 18-24 సంవత్సరాల యువత అధికంగా ఉంటోంది. వీరిలోనూ తక్కువ ఆదాయాలు గల కుటుంబ సభ్యులు, తక్కువ విద్యార్హతలు గల యువతీ యువకులే ఎక్కువ. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతున్న తప్పుడు వార్తల్లో రాజకీయ రంగానికి సంబంధించినవి 46% ఉంటున్నాయి. సాధారణ అంశాలు, మత సంబంధ విషయాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ఫేక్ మనుషులతో, ఫేక్ సమాచారంతో, ఫేక్ వీడియోలతో తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందనేది ఈ నివేదిక సారాంశం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు వార్త (ఫేక్ న్యూస్), పూర్తిగా తప్పు లేదా పూర్తిగా నిజం కాని సమాచారాన్ని ఫేక్ న్యూస్ అంటారు. అది ఎక్కడి నుంచి వస్తుందో, ఎవరు పంపుతున్నారు స్పష్టంగా వెల్లడికాదు. ఏదో ఒక ఐడి నుంచి వచ్చి సోషల్ మీడియాలో చలామణి అవుతుంది. ఐడి కూడా ఫేక్‌దే కావచ్చు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా లో ప్రచారంలోకి తెస్తున్నారు. తద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చూపిస్తున్నారు. ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించి ఇటువంటి అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అది తప్పుడు వార్త అనే అనుమానం రానంత పకడ్బందీగా ఈ వ్యవహారాన్ని నడిపిస్తారు. సోషల్ మీడియా వేదికలన్నింటిలోనూ దీన్ని వైరల్ చేస్తారు. తప్పుడు సమాచారం ఫేక్ న్యూస్ వీడియోల వల్ల రాజకీయ పార్టీ(నాయకు)ల జయాపజయాలను, ప్రవర్తనను ప్రభావితం చేస్తోంది. వ్యాపార దిగ్గజాలు, సినీ ప్రముఖులు, పాలక ప్రతిపక్షాలు, మాన్యులు, సామాన్యులు ఇలా ఎంతో మంది సమాజంలో ఇబ్బందులు పడుతున్నారు. ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలియక తల్లడిల్లిపోతున్నారు. అంతెందుకు మన రాష్ట్ర రాజధానిలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి, తన తోటి విద్యార్థిని ఫోటోలను మార్ఫింగ్ చేసి నాతో ఒంటరిగా గడపాలని లేదంటే? సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఉదంతాలను చూస్తుంటే.. టెక్నాలజీ ఎవరికోసం ఎందుకు వచ్చిందో ఇలా టెక్నాలజీని విచక్షణ కోల్పోయి దుర్వినియోగం చేస్తున్న తీరు అమానుషం. టెక్నాలజీని మంచికోసం ఉపయోగించాలి గాని సమాజ విలువలు తగ్గించే చర్యలు మంచిది కాదు. ఆధునిక నాగరికత ముసుగు వేసుకున్న సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ సామాజిక రుగ్మతను నిరోధించడానికి సమష్టి కృషి ఎంతో అవసరం.సైబర్ సెక్యూరిటీ చర్యలను బలోపేతం చేయడంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి, ప్రజలు కూడా సమష్టి బాధ్యతతో వ్యవహరించాలి. అసత్యాల ప్రచారాన్ని అడ్డుకునేందుకు కఠిన చర్యలకు పూనుకోవాలి. సాంకేతిక పరిష్కారాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రచార సాధనాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపొందించాలి.

## వైసీపీకి రానున్నదంతా గడ్డుకాలమే

విజయవాడ, మార్చి 18, ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి రానున్న కాలమంతా గడ్డుకాలమే. ఎందుకంటే ఇప్పటికే అనేక విషయాలపై విచారణ ప్రారంభించిన ప్రస్తుత ప్రభుత్వం అన్ని విభాగాల్లో జరిగిన అవినీతిపై లోతైన దర్యాప్తు చేయనుంది. అయితే ఆధారాలను స్పష్టంగా సేకరించిన తర్వాత మాత్రమే కేసులు నమోదు చేయనున్నారు. న్యాయస్థానాల్లో వీగిపోకుండా పకడ్బందీగా అగ్రనేతల మెడ చుట్టూ కేసుల ఉచ్చు బిగుసుకునే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వంలో అనుసరించిన లిక్కర్ అమ్మకాలపైనే ఈ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. లిక్కర్ స్కామ్ లో నిందితులను వరసగా అరెస్ట్ లు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే ఒక ప్రణాళిక ప్రకారం పోలీసు ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించనున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ అమ్మకాలను ప్రభుత్వమే జరిపింది. నాసిరకం మద్యాన్ని అధిక ధరకు విక్రయించడం, డిజిటల్ పేమెంట్స్ కు అంగీకరించకపోవడం వంటి అంశాలు ఈ విచారణలో కీలకంగా మారనున్నాయి. ప్రయివేటు సిబ్బందిని లిక్కర్ దుకాణాల్లో నియమించి జరిపిన అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం ఎటు వెళ్లిందన్న దానిపై ఇప్పటికే ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ప్రధానంగా ఇటీవల మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరును కూడా బయటపెట్టారు. ఆయనలే లిక్కర్ వ్యాపారంలో కీలకంగా వ్యవహరించారని సాయిరెడ్డి ఆరోపించారు. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారంటూ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఇప్పుడు ఈ ఫైలు వేగంగా ముందుకు కదులుతుంది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. అతనే ప్రధాన సూత్రధారి అంటూ సాయిరెడ్డి చేసిన కామెంట్స్ కోణంలో అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. తెర వెనక ఉండి ఆయనే అంతా నడిపించారని, లిక్కర్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎక్కడకు వెళ్లాయన్నది కసిరెడ్డిని విచారిస్తే ఖచ్చితంగా తెలుస్తుందని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో వైసీపీ అగ్రనేతల ప్రమేయం ఉండే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వ పెద్దలు కొంత ఆలస్యమయినా పకడ్బందీగా కేసును రూపొందించాలని ఆదేశాలు జరీ చేసినట్లు సమాచారం. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి విదేశాల్లోనూ లిక్కర్ షాపులను నడిపిన అనుభవం ఉందని తెలియడంతో ఆయన గత ప్రభుత్వంలో ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించారంటున్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు అత్యంత దగ్గరని, అప్పుడని కూడా గుర్తించారు. ఈ కోణంలోనే దర్యాప్తు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. కసిరెడ్డి రాజవేఖర్ రెడ్డి దొరికితే మొత్తం వ్యవహారం బయటకు వస్తుందని విచారణ చేస్తున్న అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి కోసం ఇప్పటికే వేట ప్రారంభమయిందని చెబుతున్నారు. ఆయన దొరికిన వెంటనే మద్యం కేసులో కీలక నేతలను కొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని కూడా అధికార వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. డిస్టలరీలు, మద్యం అమ్మకాలు, నాసిరకం మద్యం వంటి అంశాలపై ఇప్పటికే కొంత మేరకు ఆధారాలను సేకరించిన అధికారులు స్పష్టమైన సాక్షాధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. అవి లభించినట్లే ఊహించని పరిణామాలు ఏపీలో జరిగే అవకాశముందని చెబుతున్నారు.

## పవన్ డిఫెన్స్ లో పడిపోయారా

విజయవాడ, మార్చి 18, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం తాను అనుకున్నది సాధించలేకపోతున్నారు. లక్ష్యం కూడా ఎంత దూరంలో ఉందో తెలియదు. ముఖ్యమంత్రి గా పవన్ కల్యాణ్ ను చూడాలని కాపు సామాజికవర్గం, పవన్ అభిమానులు బలంగా కోరుకున్నారు. కానీ పవన్ కల్యాణ్ లో అటువంటి ఆలోచన లేకపోవడంపై వారిలోనే చర్చ జరుగుతుంది. తాము అనుకున్నది వేరని, ప్రతి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు కాపు సామాజికవర్గానికి చెందిన వారుంటారని, ఇక పవన్ కల్యాణ్ కు మద్దతిచ్చినందుకు ప్రత్యేకంగా సాధించింది ఏముందన్న ప్రశ్న ఆ సామాజికవర్గం నుంచి ఈ మధ్య కాలంలో బలంగా వినిపిస్తుంది. వైసీపీ విమర్శలు చేస్తూ కాలం గడిపేసే రోజులు పోయాయి. ఎందుకంటే జగన్ ఇప్పుడు అధికారంలో లేరు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల అమలుపై కూడా పవన్ కల్యాణ్ ప్రశ్నించకపోవడంతో పాటు టీడీపీకి బలమైన మద్దతుదారుగా మారడాన్ని కూడా జనసేన కార్యకర్తల నుంచి సామాజికవర్గం నేతలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తాము ఊహించింది ఒకటి.. జరుగుతున్నదొకటిలా తయారయిందన్న నిరాశ నిస్పృహలు వారిలో కనిపిస్తున్నాయి. అయితే తాము ఏ మాత్రం దాచుకోకుండా తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా కుండబద్దలు కొట్టేస్తున్నారు. పదేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని చేసిన పవన్ కల్యాణ్ వ్యాఖ్యల దగ్గర నుంచి ఇటువంటి పరిస్థితి తలెత్తింది.ఇక కాపు, బలిజ సంక్షేమ సేన నేత హరిరామ జోగయ్య కూడా పవన్ కల్యాణ్ ను నేరుగా తప్పుపడుతూ బహిరంగ లేఖను రాస్తున్నారు. ఇది కొంత పవన్ తో పాటు జనసేనకు కూడా ఇబ్బందికరంగా మారింది. రాజధాని నిర్మాణం కోసం వేల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్న ప్రభుత్వం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అభివృద్ధిపై పవన్ కల్యాణ్ పెదవి విప్పకపోవడంపై జనసేన అధినేత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని నిర్మాణం అనేది దశల వారీగా జరగాలని, అంతే తప్ప నిధులన్నీ అక్కడ వెచ్చించి మిగిలిన ప్రాంతాలకు, సంక్షేమ పథకాలను అందించకుండా ప్రజలను మోసం చేయడం కాదా? అని కాపు నేతలే ప్రశ్నిస్తున్నారు.వరసగా అగ్రనేతలు తప్పని కష్టాలు ఇరకాటంలో పెట్టేదే... ఇది కొంత పవన్ కల్యాణ్ ను ఇరకాటంలో పెట్టేదే. ఎందుకంటే పవన్ కల్యాణ్ పై ఎన్నికలకు ముందు వరకూ ఎన్నో హోప్స్ ఉన్నాయి. 2014 నుంచి ఆయన ప్రసంగాలు, ఆవేశపూరిత పంచ్ లు విని ఊగిపోయిన వారు నేడు జరుగుతున్న తీరు చూసి ఉసూరుమంటున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలోనే అర్థమవుతుంది. ఎఫెన్స్ లో ఉంటేనే పవన్ కల్యాణ్ ఇమేజ్ పెరుగుతుంది తప్పించి, డిఫెన్స్ లో ఉంటే ఖచ్చితంగా డ్యామేజీ అవ్వకతప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మొత్తం మీద పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత వేరే లెవెల్లో ఉంటుందని అంచనా వేసిన వారికి నేడు ఆయన నుంచి వస్తున్న స్పందన చూసి డల్ అయినట్లే కనిపిస్తుంది.

## గిద్దలూరులో ఇన్నర్ ఫైట్

ఒంగోలు, మార్చి 18, గిద్దలూరులో ఇంత గొడవ జరుగుతున్నా వైసీపీ పెద్దల మౌనం? ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కేంద్రంగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కుండమార్పిడి రాజకీయాలు చేసింది వైసీపీ అధిష్టానం. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కా పురం అభ్యర్థిగా ప్రకటించింది. అక్కడితో ఆగక మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డిని.. గిద్దలూరు కేండేట్ గా ప్రకటించింది. ఆయా అభ్యర్థులకు ఇష్టమున్నా లేకున్నా తాంబూలాలిచ్చేశాం తన్నుకు ఛావండంటూ వదిలేసింది. దీంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోయారు ఆయా వర్గాల వారు. చేసేది లేక.. ఆ ఎన్నికల్లో అలా పోటీ చేశారు కూడా.జగన్ అప్లై చేసిన ఈ కుండమార్పిడి ఫార్ములా.. ఇటు గిద్దలూరు, అటు మార్కాపురం రెండు సెగ్మెంట్లలో వర్కవుట్ కాలేదు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఘోర పరాజయం పాలైంది వైసీపీ. ఓటమి తర్వాత అన్నా రాంబాబు, నాగార్జున రెడ్డి.. తాము పోటీ చేసిన నియోజకవర్గాలకు పూర్తిగా దూరమయ్యారు. ఈ క్రమంలో ఎన్నికల ముగిసి.. 9 నెలలు దాటుతున్నా.. కార్యకర్తల మంచి చెడ్డ.. పట్టించుకునే నాథులే లేకుండా పోయారని సమాచారం. ఈ మధ్య గిద్దలూరు ఆత్మీయ సమావేశంలో కార్యకర్తలు ఇదే విషయంపై భగ్గుమన్నారు కూడా. అంతే కాదు ప్రస్తుత గిద్దలూరు ఇంచార్జిగా ఉన్న నాగార్జున రెడ్డి మాకు వద్దే వద్దంటూ.. నినాదాలు హోరెత్తించారటగిద్దలూరు వైసీపీ ఇంచార్జిగా తిరిగి మాజీ ఎమ్మెల్యే రాంబాబుకే ఇవ్వాలనీ డిమాండ్ చేశారట. లేకుంటే స్థానిక నేతలకు ఈ బాధ్యత అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాయట స్థానిక ఫ్యాను పార్టీ వర్గాలు. నియోజకవర్గంలో లేని, ఉండటానికే ఇష్టపడని.. నేతకు ఈ పోస్టు అప్పగించడంలో అర్థమే లేదని వాపోవడమూ కనిపిస్తోందట. జగన్ అసంబద్ధ నిర్ణయాలతో పార్టీ అడ్రెస్ గల్లంతయ్యే ప్రమాదమూ లేక పోలేదన్న హెచ్చరికలూ అందుతున్నాయట. ఈ దిశగా కొందరు ఓపెన్ గానే మాట్లాడుతున్నట్టు సమాచారం.ఇదిలా ఉంటే నాగార్జున రెడ్డి నిర్వహించిన ఒక సమావేశానికి కొందరు వైసీపీ లీడర్లు హాజరు కాలేదట. నాగార్జున రెడ్డి సైతం వీరిని కావాలనే ఆహ్వానించలేదట. గత ఎన్నికల్లో వైసీపీలోనే ఉంటూ.. టీడీపీ అభ్యర్థి అశోక్ రెడ్డికి వీరు సపోర్ట్ చేశారనీ. అందుకే వీరిని పిలవలేదన్న కామెంట్లు వినిపిస్తున్నాయట. ఎవరికైతే ఆహ్వానాలు అందలేదో.. వారు అధిష్టానానికి ఈ విషయమై ఫిర్యాదు కూడా చేశారట. నాగార్జున రెడ్డి ఒంటెత్తు పోకడల వల్లే వైసీపీ 600 ఓట్ల తేడాతో ఓడిపోవల్సి వచ్చిందని.. తమ కంప్లయింట్ లో వీరు ప్రముఖంగా ప్రస్తావించారట. అందుకే ఆయన్ను తిరిగి మార్కాపురానికి పంపించేయాలని వీరు రాసిన లేఖలు ప్రెజంట్ హాట్ టాపిగ్గా మారాయట.సలే అధికారం లేక ఆపసోపాలు పడుతుంటే.. ఈ గ్రూపు గొడవలేంటని వైసీపీ పెద్దలు తలలు బాదుకుంటున్నారట. ఇటు అన్నా రాంబాబుకు గిద్దలూరులో 15 ఏళ్ల అనుబంధముంది. ఇక గిద్దలూరు నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగానూ గెలిచారు. కాబట్టి.. స్థానిక వైసీపీలోని ఒక వర్గం.. మళ్లీ ఆయనే రావాలని కోరుకుంటున్నారట. తనకు రాజకీయ భవిష్యత్తునిచ్చిన గిద్దలూరులో.. రీ ఎంట్రీ ఇస్తే బాగుంటుందని.. రాంబాబు కూడా అనుకుంటున్నట్టు ఆయన అనుచర వర్గాల సమాచారం. రాంబాబు అయితేనే ఇటు ఆర్థికంగా అటు రాజకీయంగానూ బలమైన నేత గా నిలబడగలరనీ. తమకు అండగానూ ఉండగలరనీ.. వీరు భావించడం వల్లే.. అధిష్టానానికి ఈ దిశగా లేఖలు రాస్తున్నారట.గిద్దలూరు వైసీపీలోని మరో వర్గం మాత్రం.. స్థానిక రెడ్డి నేతలకే ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలని కోరుతోందట. ఈ రేసులో.. ఎన్నారై నేత ఐవీ రెడ్డి, కడప వంశీధరరెడ్డి, పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారట. ప్రస్తుతానికి వస్తే.. గిద్దలూరు ఇంచార్జీగా ఉన్న నాగార్జున రెడ్డి ఎవరూ చెప్పకుండానే.. మార్కాపురానికి పరిమితమయ్యారట. దీంతో తాము అతీ గతీ లేని అనాథలమయ్యామనీ వాపోతున్నారట ఫ్యాను పార్టీ కార్యకర్తలు. ఐవీ రెడ్డి అయితే గతంలో గిద్దలూరు వైసీపీ బాధ్యతలు చూశారు. దానికి తోడు ఎన్నారై కూడా కావడం.. గిద్దలూరు లోకల్ పర్సన్ అవడంతో.. ఈయనే బెస్ట్ అంటూ.. ఓ వర్గం ఇప్పటికే అధిష్టానానికి సూచిస్తోందట. ఐవీ రెడ్డి సైతం.. పార్టీ అగ్రనాయకత్వం ఇంచార్జి బాధ్యతలు తనకే ఇస్తారని చెప్పుకుంటున్నారట.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక్క ఒంగోలు కు తప్ప.. మిగిలిన 11 సెగ్మెంట్లలోనూ అభ్యర్థుల మార్పు చేర్పులు జరిగాయి. ప్రస్తుతం గొడవ గొడవగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గాన్ని టచ్ చేస్తే మిగిలిన అన్నిటిలోనూ డిమాండ్లు వెల్లువెత్తుతాయి. దీంతో మొత్తం తారుమారు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారట.. వైసీపీ పెద్దలు. అసలే వలసల కారణంగా.. లీడర్లు కరవైన ఈ సిట్యువేషన్లో.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం మార్చడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారట అధిష్టానం పెద్దలు. అందుకే గిద్దలూరులో ఇంత పెద్ద గొడవ జరుగుతున్నా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారట. దీంతో గిద్దలూరు వైసీపీ కేడర్ కి ఏం చేయాలో పాలు పోవడం లేదని సమాచారం.

### విద్యార్థులపై కుక్కల దాడి..తీవ్ర గాయాలు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కుక్కలు రెచ్చిపోయాయి. చిన్న బోనాల సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థులపై దాడి చేశాయి. కుక్కల దాడిలో ఐదవ తరగతి విద్యార్థిని గొట్టె ముక్కుల సువర్ణ తీవ్రంగా గాయపడగా సిబ్బంది వెంటనే సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన విద్యార్థిని కుక్కల దోడిలో తీవ్రంగా గాయపడడంతో పేరెంట్స్ తో పాటు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భోగాపురం ఎయిర్ పోర్టులో అపశృతి

విజయనగరం, మార్చి 18 విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనుల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. నిర్మాణ పనుల్లో ప్రమాద ఘటనలో ఓ వ్యక్తి చనిపోయాడు. భోగాపురం విమానాశ్రయం లోపల రహదారుల నిర్మాణం చేపడుతున్నారు. అయితే రోడ్ల నిర్మాణానికి బండరాళ్లు అడ్డుగా రావటంతో వాటిని తొలగించే పనులు చేపట్టారు. అందులో భాగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లోపలి ప్రాంతంలో బండరాళ్లను బాంబులు పెట్టి పేల్చేందుకు ప్రయత్నించారు. అయితే ఈ సమయంలో ఒక్కసారిగా బ్లాస్టింగ్ జరగటంతో రామచంద్రపేటకు చెందిన బోర కొత్తయ్య అనే వ్యక్తి చనిపోయాడు. ఘటనలో బోర కొత్తయ్యకు తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 జూన్ నాటికి అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేస్తూ 15 రహదారుల నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించారు. ఈ విషయాన్ని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. వీఎంఆర్డీఏ పరిధిలోని అన్ని నియోకజవర్గాల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతిపాదించిన 15 రహదారుల్లో ఇప్పటికే మారికవలస రహదారి నిర్మాణం పూర్తౌందని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి మిగతా వాటిని పూర్తిచేస్తామన్నారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2200 ఎకరాలలో నిర్మిస్తున్నారు. మూడు దశల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు చేపడుతున్నారు. మొదటి దశలో ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రెండో దశలో ఈ సంఖ్యను రెట్టింపు చేయనున్నారు. ఇక మూడో దశలో మరో 60 లక్షల మంది ప్రయాణికులు అంటే.. ఏడాదికి కోటీ 80 లక్షల మంది రాకపోకలు సాగించేలా ఎయిర్‌పోర్టు సామర్థ్యాన్ని పెంచనున్నారు. రూ.4592 కోట్లతో మొదటి విడత పనులు చేస్తున్నారు. 2023 మే నెలలో ఈ పనులకు శంకుస్థాపన జరగ్గా.. వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.

## సామర్లకోట దగ్గర ఆర్వోబీ

రాజమండ్రి, మార్చి 18, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ హైవేలు, నేషనల్ హైవేలు, బ్రిడ్జిలు, ఆర్వోబీలు, ఫ్లై ఓవర్లపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కీలకమైన ఆర్వోబీకి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇకపై గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పని లేకుండా.. సామర్లకోట రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు తెర పడనుంది. రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ)కి కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు భూ సేకరణతో పాటుగా పలు ఇతర అంశాలపై అధికారులు ఫోకస్ పెట్టారు.ప్రతి రోజూ రాజమహేంద్రవరం, కాకినాడ మార్గాల నుంచి వచ్చే వాహనాలు సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇన్ని రోజులు ఈ రాకపోకలు సాగించడానికి కష్టాలుపడ్డారు.. ఆర్వోబీ రావడంతో వాహనదారులకు విముక్తి కల్పించడానికి ఆర్వోబీ నిర్మించేందుకు కేంద్రం ఓకే చెప్పింది. గతంలోనే రైల్వే గేటు దగ్గర బ్రిడ్జి నిర్మించాలని ప్రజాప్రతినిధులు కేంద్రాన్ని కోరారు, ప్రతిపాదనలుకూడా పంపారు. కాకినాడ జనసేన పార్టీ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సామర్లకోట ఆర్వోబీ గురించి చర్యలు తీసుకోవాలని ఇటీవల కోరడంతో రైల్వే శాఖ నుంచి సానుకూలత వచ్చింది.ఈ ఆర్వోబీ అందుబాటులోకి వస్తే.. రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు చెక్ పడుతుందంటున్నారు. ఈ మేరకు ఆర్వోబీ నిర్మించడానికి స్థల సేకరణ చేయాలని, పనులకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని రైల్వే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. 'గేటు సకాలంలో పడకపోవడం వల్ల సిగ్నల్ వ్యవస్థకు ఇబ్బంది కలిగేది.. ఫలితంగా రైళ్ల రాకపోకలకు సాంకేతిక సమస్యలు ఎదురయ్యేవి. త్వరలో నిర్మించే ఆర్వోబీతో ఈ ఇబ్బందులు తొలగుతాయని' అన్నారు. ఈ ఆర్వోబీ పూర్తి చేస్తే వాహనదారుల కష్టాలు తొలగిపోతాయంటున్నారు.ఈ సామర్లకోట రైల్వే గేటు దగ్గర ప్రజలునిత్యం నరకం అనుభవిస్తున్నారు.. గేటుపడితే చాలు వాహనాలు మొత్తం అక్కడ నిలిచిపోతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలోనే ఎప్పటి నుంచో ఇక్కడ ఆర్వోబీ నిర్మించాలనే డిమాండ్ వినిపిస్తోంది. మొత్తానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# గుంటూరు వైసీపీలో ప్రత్యేక కుంపట్లు

గుంటూరు, మార్చి 18, కావటి తప్పుకోవడంతో మిగిలిన వైసీపీ లీడర్లలో అయోమయంగుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేశారు.. కలెక్టర్ కి తన రిజైన్ లెటర్ పంపించారు మనోహర్ నాయుడు. ప్రస్తుతం కావటి రాజీనామా వ్యవహారం గుంటూరు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కావటి కార్పొరేషన్‌లో తనకు తీవ్ర అవమానం ఎదురవుతోందని.. వాపోయారు. ఈ అవమానాలు, నిందలు, పరాభవాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం తనకు లేదని అన్నారు. తాను ఎదుర్కొన్న అవమానాలు, పరాభవాలు గతంలో ఏ మేయర్ గానీ, ఏ ఛైర్మన్ గానీ చూసి ఉండరని చెప్పుకొచ్చారు.ఫ్యూచర్ లో ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు కావటి. పార్టీ మార్పు పైనా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోన్న పరిస్థితుల్లో తాను జగన్ తోనే ఉన్నట్టుగా చెప్పుకొచ్చారు.ఇవన్నీ ఇలా ఉంటే.. కావటి ఈ నిర్ణయం తీస్కోవడం వెనక అసలు సమస్యేంటని చూస్తే.. 2021లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీ నుంచి కావటి మనోహర్ నాయుడు మేయర్ గా ఎన్నికైన సంగతీ తెలిసిందే. ఇంకో ఏడాది పాటు పదవిలో కొనసాగాల్సి ఉంది కావటి మనోహర్ నాయుడు. ఈలోపే ఆయన తన పదవి నుంచి తప్పుకోవడంలో అసలు కారణం.. స్టాండింగ్ కమిటీ వ్యవహారశైలిగా చెప్పుకుంటున్నారు. కొందరు వైసీపీ కార్పొరేటర్లు.. టీడీపీ, జనసేన తీర్థం పుచ్చుకోవడం వల్ల.. కమిటీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఆ రెండు పార్టీలకే దక్కాయి. ఈ కమిటీకి మేయరే ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నా.. ఆయనకు తగిన సమాచారమివ్వడం లేదని సమాచారం. ఇందులో మనోహార్ నాయుడిపై అవిశ్వాసం సైతం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నట్టు చెబుతున్నారు. స్టాండింగ్ కమిటీలో వైసీపీకి మెజార్టీ లేక పోవడం వల్ల.. ఈ తీర్మానం కూటమి నెగ్గడం ఒక లాంఛనంగా భావిస్తున్నారు. అందుకే కావటి ఇలా అర్ధాంతరంగా ఎవరికీ చెప్పకుండానే రిజైన్ చేసినట్టు అంచనా వేస్తున్నారు.మేయర్ గా కావటి మనోహర్ నాయుడు రాజీనామా ప్రకటన ఇటు వైసిపి వర్గాల్లోనే కాదు.. అటు టిడిపి నేతల్లోనూ షాకింగా మారిందట. ఈ హఠాత్ పరిణామానికి ప్రత్యర్ధి వర్గాల్లోనూ చర్చకు తెరలేపిందట. ప్రస్తుతం నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగంలో.. తనకు కనీస ప్రోటోకాల్ ఇవ్వడం లేదనీ. ఆఫీసు సిబ్బంది ఎప్పుడు వస్తారో రారో కూడా తెలియని గందరగోళ పరిస్థితుల్లోనే తాను రిజైన్ చేస్తున్నట్టు చెబుతున్నారాయన.అయితే ఇలాంటి చిన్న చిన్న విషయాలకే రాజీనామా చేయాల్సిన అవసరమేంటన్నది ఇప్పుడో ప్రశ్నగా మారింది. కనీసం తన సొంత పార్టీ లీడర్లతో కూడా ఆయన సంప్రదింపులు జరిపినట్టే కనిపించడం లేదని అంటున్నారు. జిల్లా అధ్యక్షుడు అంబటి తో కూడా చెప్పినట్టు లేదని చెబుతున్నారు. ఇదెక్కడి విడ్డూరమో అర్థం కావడం లేదని వాపోతున్నారట సగటు గుంటూరు వైసీపీ కార్యకర్త.మేయర్ రాజీనామా పూర్తి వ్యక్తిగతంగా కనిపిస్తోందనీ ఒక అంచనాకు వస్తున్నారు. ఇటు మేయర్ రాజీనామా ప్రకటన వెనక కూటమి నేతల మైండ్ గేమ్ కూడా ఉందని అంటున్నారు. ఈ మేరకు వీరు సక్సెస్ అయినట్టుగానూ భావిస్తున్నారు. మేయర్ పీఠంపై ఇప్పటికే కూటమి నేతల్లో కొందరికి కుతూహలం పెరిగినట్టు సమాచారం. మెజార్టీ జఅఖ కార్పొరేటర్లు కూటమిలోకి రప్పించేందుకు ఓ సీనియర్ కార్పొరేటర్ పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలియడంతోనే మేయర్ ముందుగా రాజీనామా ప్రకటన చేశారనీ లెక్కిస్తున్నారు. దీంతో కొత్త మేయర్ ఎన్నిక నల్లేరు పై నడకేనని ఫీలవుతోందట సదరు కూటమి నేత వర్గం.ఇటు కూటమి టచ్ లో ఉన్న వైసీపీ లీడర్ల సంగతి అలా ఉంచితే.. పార్టీనే నమ్ముకున్న వారి పరిస్థితేంటన్నది అయోమయంగా మారిందట. తమకెంతో కావలిగా ఉంటాడని భావించిన మనోహర్ నాయుడు.. ఇలా చేతులెత్తేడం ఏమీ బాగోలేదని లోలోన కుమిలిపోతున్నారట. ఆయన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందో లేదో తెలీదు కానీ తమ పరిస్థితి మాత్రం కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందని వాపోతున్నారట.

# ఏపీ సర్కార్ బంపర్ ఆఫర్

## పేదల పట్టాల కోసం జీవో 30

విజయవాడ, మార్చి 18, భుత్వ స్థలాలలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జీవో నెంబర్ 30ను విడుదల చేసింది. పట్టాలు కావాలనుకుంటే గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అలా దరఖాస్తు చేసుకున్నవారికి అధికారుల పరిశీలన తరువాత పట్టా ఇస్తారు.2019 అక్టోబర్ 15 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో బీపీఎల్‌కు దిగువన ఉన్న కుటుంబాలు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. జిల్లా కలెక్టర్లు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు. తహసీల్దార్లు వీఆర్వోలతో అభ్యంతరం లేని ఆక్రమణలపై పరిశీలన చేయిస్తున్నారు. అలాగే తహసీల్దార్లు వీఆర్వోలు, గ్రామ, వార్డు సర్వేయర్లతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు.

ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న కుటుంబాలను అధికారులు గుర్తిస్తున్నారు. అనంతరం నిబంధనల ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాలకు అధికారికంగా కన్వేయన్స్ డీడ్ మంజూరుకు సిద్ధం చేస్తున్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చేలా అర్హులను గుర్తించేందుకు వీఆర్వోలు సర్వే చేస్తున్నారు. జీవితంలో ఒకేసారి ఉచిత ఇంటి పట్టా ఇచ్చేలా విధి విధానాలు రూపొందించారు.

అర్హులు

1. ప్రభుత్వ భూముల్లో ఆర్‌సీసీ, ఆస్బెస్టాస్ పై కప్పులు, ఇటుక గోడలతో నిర్మాణాలను పరిగణిస్తారు.
2. లబ్ధిదారుని కుటుంబంలో ఏ ఒక్కరికీ రాష్ట్రంలో సొంత ఇంటి స్థలం, ఇళ్లు ఉండకూడదు.
3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్‌ల్లో లబ్ధిదారుగా ఉండకూడదు.
4. మహిళలు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులు.
5. బీపీఎల్ కుటుంబ వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలు మించకూడదు.
6. వ్యవసాయ భూమి 10 ఎకరాల లోపు ఉండాలి.
7. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు వర్తించదు.
8. నాలుగు చక్రాల సొంత వాహనం ఉండకూడదు.
9. 150 గజాలు దాటితే డబ్బులు చెల్లించాలి

పరిశీలన తరువాత అర్హులకు 150 గజాల లోపు డి-పట్టా జారీ చేస్తారు. రెండేళ్ల తరువాత ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తారు. పదేళ్ల కాలపరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇస్తారు. 151 గజాలపైన ఉంటే, ఆ లబ్ధిదారులకు ప్రాథమిక భూమి విలువలో నిబంధనల ప్రకారం నిర్ణీత ధరకు కేటాయిస్తారు. రెండు నెలల్లో డబ్బులు ప్రభుత్వానికి చెల్లిస్తే లబ్ధిదారు పేరుతో ఆ భూమిని కేటాయిస్తారు.

దరఖాస్తు ఇలా చేసుకోవాలి

దరఖాస్తును గ్రామ, వార్డు సచివాలయాల్లో అవసరమైన పత్రాలు జత చేసి దరఖాస్తులు అందజేయాలి.

ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు, రేషన్ కార్డు తదితర సంబంధిత వాటి జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేయాలి. వచ్చిన దరఖాస్తులపై వీఆర్వో, తహసీల్దారు, ఆర్డీవో విచారించి ఉన్నతాధికారులకు నివేదిస్తారు. జిల్లా అధికార కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుంది. అప్పుడు దరఖాస్తు చేసుకున్న అర్హులకు పట్టాలు ఇస్తారు. అయితే దరఖాస్తు చేసుకోకపోతే మాత్రం, వాటిని ఆ స్థలాలను ఆక్రమణగా గుర్తించి తొలగిస్తారు. అందుకే అభ్యంతరం లేని ఆక్రమణ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేవారు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుంది.

# పురమిత్రలో యాప్‌తో ఎన్నో ప్రయోజనాలు, అందుబాటులో 150 పౌరసేవలు

కాకినాడ, మార్చి 18, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవలందించేందుకు కొత్త అన్వేషణలు చేస్తోంది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనే పౌరసేవలను అందిస్తుంది. మరోవైపు రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ ప్రజలకు సేవలను అందించేందుకు “పుర మిత్ర” యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఉండేవారు పౌర సేవలను సులువుగా పొందేందుకు యాప్ ఉపయోగ పడుతుందని రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఈ యాప్‌తో ప్రజలకు సమయం ఆదా అవుతుంది.రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా పట్టణాల్లో ఉండే ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయంలో సచివాలయాలు ఏర్పాటు తరువాత, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగే వారి శాతం తగ్గింది. ఏ అవసరం వచ్చిన తమ సచివాలయానికి వెళ్లి పనిచేసుకునేవారు. ప్రజలకు అది కాస్త ఉపశమనంగానే ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డిజిటల్ సేవలను విస్తృతం చేసేందుకు సిద్ధపడింది.మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు రోజుల తరబడి తిరగాల్సిన పనిలేకుండా, గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా ఇంట్లో ఉండే అన్ని సేవలను పొందే విధంగా రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. “పుర మిత్ర” యాప్ ఇక నుంచి ప్రజలకు పౌర సేవలను అందించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీతో రూపొందించిన ఈ యాప్‌లో పలు సేవలు పొందే వీలు కల్పించింది.తమ సమస్యను రోజుల వ్యవధిలోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. సమస్యను పంపేందుకు యాప్‌లో ఫీచర్స్ కూడా పొందుపరిచారు. మన చుట్టూ ఉన్న సమస్యను ఫోటో తీసి, వాయిస్ రికార్డుతో అక్షరాలను టైప్ చేసి పంపించే విధంగా యాప్‌ను తయారు చేశారు. పంపిన సమస్య, ఆ సమాచారం నేరుగా సంబంధిత విభాగాధికారికి వెళ్తుంది. పరిష్కారం చూసేందుకు కనీసం మూడు నుంచి 15 రోజులు, లేదా 30 రోజుల వ్యవధి నిర్ణయించారు. సమస్య తీవ్రతను బట్టీ ఆయా రోజుల్లోపు పరిష్కారం చేస్తారు.రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ ఇలా 150 రకాల పౌర సేవలు “పుర మిత్ర” యాప్‌లో అందుబాటులో ఉంటాయి. పన్ను చెల్లింపులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రాలు ఇలా అన్ని చెల్లింపులు ఇందులోనే చేసుకునే అవకాశం ఉంది. ఈ యాప్ ద్వారా రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలోనైనా కంటికి కనిపించిన సమస్యను పరిష్కారం చేసుకోవచ్చు. కావాల్సిన సేవలను పొందవచ్చు. మనం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేసేటప్పుడు ఆయా పట్టణాల్లో ఉన్న సమస్యను కూడా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే సౌలభ్యం ఉంది.ఆ సమస్య పరిష్కారానికి సంబంధించి మనకు తెలియజేస్తారు. సంబంధిత అధికారి గడువులోగా సమస్య పరిష్కరించాలి. పరిష్కారం అయిన ఫోటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు యాప్‌లో సమస్య పురోగతి తెలుసుకునేందుకు వీలు కల్పించారు. అధికారి సందించకపోతే, పై స్థాయి అధికారికి వెళ్లి, చివరికి బియ్యాండ్ ఎస్ఎల్‌లోకి వెళ్లి ఆ అధికారిని బాధ్యుడిగా చేస్తుంది.”పుర మిత్ర” యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తరువాత దాన్ని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అప్పుడు ఓపెన్ బటన్‌ను క్లిక్ చేస్తే ఓపెన్ అవుతుంది. అందులో వివిధ ఫీచర్స్ ఉంటాయి. తెలుగులోనే ఉంటుంది. కనుక యాప్ ఉపయోగించడం చాలా సులువు. ప్రతి ఒక్కరూ యాప్‌ను ఉపయోగించే విధంగా డిజైన్ చేశారు. అలాగే సమస్యల పరిష్కారాలపై అభిప్రాయాలు కూడా తీసుకుంటారు.

# నల్లమలలో యురేనియం తవ్వకాలు.. అందోళనలో స్థానికులు

నల్గోండ పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మధ్య జరుగుతున్న ఒక కీలకమైన పోరాటంకు నల్లమల ప్రజలు సిద్ధమవుతున్నారు.తమ ఉనికి కే కాదు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పెను ప్రమాదం పొంచివుందని స్పష్టం చేస్తున్నారు.నల్లమల అడవుల్లో యురేనియం నిల్వలు ఉన్నట్లు తెలుసుకున్న కేంద్ర ప్రభుత్వం నిక్షేపాలను గుర్తించేందుకు అనుమతి ఇచ్చింది.నల్లమల అడవిలోని కుంచోని మూల నుంచి పదర వరకు మొదటి బ్లాక్లో 38 చదరపు కిలో మీటర్లు, పదర నుంచి ఉడిమిల్ల వరకు రెండో బ్లాకులో మరో 38 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నాలుగు వేల బోర్లు వేసి, నమూనాలు సేకరించేందుకు భారత అణుశక్తి సంస్థ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు అనుమతులు రావడంతో నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ కు ఎగువభాగంలో అచ్చంపేట, అమ్రాబాద్ అటవీశాఖ అధికారులు,అణు సిబ్బంది కలిసి వారం రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. డ్రిల్లింగ్యంత్రాలు తీసుకు వచ్చేందుకు రూట్మ్యాప్ సిద్ధం చేశారు.నల్లమల అభయారణ్యం లో యురేనియం అన్వేషణ, వెలికితీత కు ప్రత్యేక హెలిక్యాప్టర్ లు రంగంలోకి దింపారు.సమీప గ్రామాల ప్రజలకు తెలియకుండానే ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. ఆలస్యంగా తెలుసుకున్న అ ప్రాంత ప్రజలు పచ్చని అడవిలో విధ్వంసం సృష్టించొద్దంటు పోరాటానికి పిలుపు నివ్వడంతో యూరినియం నిక్షేపాల వెలికితీత అంశంకు తాత్కాలిక బ్రేక్ పడింది.

నల్లమల అడవులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి తూర్పు కనుమల్లో భాగం. ఇక్కడ అరుదైన వృక్ష, జంతు జాతులు ఉన్నాయి. ఈ అడవుల్లో చెంచు గిరిజనులు నివసిస్తున్నారు. ఈ అడవులు కృష్ణా నదికి నీటిని అందించే ప్రధాన వనరు. నాగార్జున సాగర్ డ్యామ్ కు ప్రధాన నీటి వనరు ఈ అడవులే. ఇక్కడ యురేనియం తవ్వకాలు జరిగితే, ఈ అడవులు, గిరిజనుల జీవనం, కృష్ణా నదిపై ఆధారపడిన లక్షలాది మంది జీవితాలు ప్రమాదంలో పడతాయి.” యురేనియం వెలికితీత ఈ ప్రాంత జీవ వైవిధ్యానికి, తెలుగు జాతికి, ప్రజల ఆరోగ్యంపై కూడా ఎన్నటికీ తీరని చేటు చేస్తుందని స్థానికుల అందోళన.

# బెట్టింగ్ యాప్స్ ద్వారా 500 కోట్లు లూటీ చేస్తున్న సెలబ్రిటీస్!

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మార్చి 18 పోలీస్ డిపార్ట్మెంట్ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేస్తున్న సెలెబ్రిటీలపై చాలా తీవ్రమైన యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే హర్ష సా, బన్నీ సన్నీ యాదవ్ వంటి వారి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. త్వరలోనే యాంకర్ శ్యామల, బిగ్ బాస్ కంటెస్టెంట్స్ విష్ణు ప్రియ టేస్టీ తేజ వంటి వారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. వీరితో పాటు రీతూ చౌదరి, కిరణ్ గౌడ్, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, ఇలా మొత్తం మీద 11 మంది టాప్ సెలబ్రిటీస్ పై కేసులు నమోదు చేసారు. వీరిపై త్వరలోనే కఠినమైన యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది. చిన్న పిల్లల జీవితాలతో ఆడుకునే ఇలాంటి మహమ్మారి యాప్స్ ని ప్రమోట్ చేయడం చాలా తప్పు కదా, సెలెబ్రిటీస్ తప్పు అని తెలిసి కూడా ఎందుకు ప్రమోట్ చేస్తున్నారు అంటే, అందుకు కారణం డబ్బు.ఒక సినిమా లేదా ఒక సీరియల్ చేస్తే వీళ్లకు ఎన్ని కోట్లు వస్తాయో తెలియదు కానీ, బెట్టింగ్ యాప్స్ కి ప్రమోట్ చేస్తే 500 కోట్ల రూపాయిల వరకు సంపాదించుకోవచ్చు అట. హర్ష సాయి అలా 500 కోట్ల రూపాయిల డీల్ ని రీసెంట్ గానే కుదిరించుకున్నాడట. ఇతనికి యూట్యూబ్ లో కోటి మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇక ఆ రేంజ్ లో రెమ్యూనరేషన్ డిమాండ్ చేయకుండా ఎందుకు ఉంటాడు చెప్పండి?, ఇవన్నీ పోలీస్ డిపార్ట్మెంట్ దృష్టికి వెళ్లడంతో వెంటనే యాక్షన్ తీసుకోవడం మొదలు పెట్టారు. కేసు ఇలా నమోదు అయ్యింది, అలా ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ రీతూ చౌదరి ‘చసే నో టూ బెట్టింగ్ యాప్స్’ అంటూ ఒక వీడియో ని చేసి అప్లోడ్ చేసింది. ముందు నుండే ఇలాంటి క్యాంపైన్స్ ఎందుకు రన్ చేయలేదు?, దెబ్బ పడితే కానీ నొప్పి తెలియలేదు అన్నమాట. ఇప్పుడు దీనిపై ఫుల్ నెగటివ్ క్యాంపైన్ నడుస్తుంది కాబట్టి, ఎవ్వరూ చేయడం లేదు, భవిష్యత్తులో వేడి తగ్గిన తర్వాత మళ్ళీ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయరని గ్యారంటీ ఏమిటి. డబ్బు మనిషి చేత ఎలాంటి పనిని అయినా చేయిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసుల చర్యలు ఎలా ఉండబోతున్నాయి అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారిన అంశం

# పవన్, లోకేశ్ కు కీలక బాధ్యతలు

విజయవాడ, మార్చి 18, చంద్రబాబుదూకుడుగా ఉన్నారు. దూకుడు మీద నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఒకవైపు పాలనను పరుగులు ఎక్కిస్తూనే మరోవైపు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఏకకాలంలో ఈ పనులన్నీ పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపించాలన్న ప్రయత్నంలో ఉన్నారు. ఇంకోవైపు పోలవరం ప్రాజెక్టు పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్తో పాటు మంత్రి లోకేష్ కు ఆయన కొన్ని రకాల బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. వీలైనంతవరకూ రాజకీయ అంశాలకు సంబంధించి ఆ ఇద్దరు నేతలకు బాధ్యతలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.కూటమి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసింది. ఇప్పటికే అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తోంది. అందుకే ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టు పాలనను అందించాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువు కావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో మే నెల నుంచి సంక్షేమ పథకాలు అమలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. నిధుల సమీకరణతో పాటు కేంద్రంతో సమన్వయానికి చంద్రబాబు విలువైన సమయాన్ని కేటాయిస్తారని తెలుస్తోంది.మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. రాజకీయంగా కూడా కూటమికి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది. ఇంకో వైపు టిడిపి, జనసేన మధ్య విభేదాలు ప్రారంభమైనట్లు కనిపిస్తున్నాయి. ఇటువంటి సమయంలో చంద్రబాబు పూర్తిస్థాయిలో రాజకీయ అంశాలపై దృష్టి పెట్టె పరిస్థితి లేదు. అందుకే జనసేన నుంచి పవన్, టిడిపి నుంచి లోకేష్ రాజకీయ అంశాలకు సంబంధించి బాధ్యతలు తీసుకుంటారని తెలుస్తోంది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఒకటికి రెండుసార్లు పార్టీ శ్రేణులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించుకుందామని.. మరోసారి జగన్మోహన్ రెడ్డికి చాన్స్ ఇస్తే ఇబ్బందులు పడాల్సి ఉంటుందని కూడా పవన్ హెచ్చరించారు.

.అదే సమయంలో లోకేష్తైతం టిడిపి శ్రేణులను కట్టడి చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. కూటమి మరో 15 ఏళ్లపాటు కొనసాగాలని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. దానిని చెప్పే పరిస్థితి ఉండకూడదని లోకేష్ సైతం పార్టీ శ్రేణులను సర్దుబాటు చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉంది. రెండు పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించే అవకాశం ఉంది. అందుకే తెలుగుదేశం పార్టీ పరంగా ఆ పరిస్థితి రాకుండా ఉండేందుకు లోకేష్ తనవంతుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికివారుగా తమ పార్టీలను బలోపేతం చేస్తూనే.. సమన్వయంతో ముందుకెళ్లాలని భావిస్తున్నారు. ఈ విషయంలో చంద్రబాబు ఆ ఇద్దరు నేతలకు బాధ్యతలు అప్పగించారు. మరి వారు ఎంతవరకు వర్కౌట్ చేస్తారో చూడాలి.

# 5 కే రన్ ప్రారంభించిన మంత్రి జూపల్లి



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** నిత్య వ్యాయామంతోనే ఆరోగ్యం సాధ్యమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి ఆల్విన్ కాలనీ తులసి వనం వద్ద అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కే రన్ కార్యక్రమాన్ని మంత్రి, టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న జీవితంలో ఏ పని చేయాలన్నా ఆరోగ్యమే ప్రథమం. అందుకే ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయాలి, అని సూచించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని, ఆరోగ్య ప్రాధాన్యతను ప్రజల్లో పెంచేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అలాంటి సంస్థలకు ప్రభుత్వ సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 19 మంది మావోయిస్టులు

బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఎస్పీ జితేంద్ర కుమార్ సమక్షంలో లొంగిపోయిన 19 మందిపై 29 లక్షల రివార్డులున్నాయి. లొంగిపోయిన వారంతా ఏవోబీ, పామేడ్ ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టులు. గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వీరు పలు విధ్వంసకర సంఘటనల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు వెల్లడించారు. తక్షణ ఆర్థిక సహాయం కింద లొంగిపోయిన 19 మందికి ఒక్కొక్కరికి పాతిక వేల రూపాయల చొప్పున అందజేసారు.

# వెల్ కమ్ టూ సునీత....



సునీతా విలియమ్స్.. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆమె రాక కోసం ఎదురుచూస్తోంది. వారం రోజుల కోసమని అంతరిక్షంలోకి వెళ్లిన ఆమె.. 9 నెలల తర్వాత భూమి మీదకు రానున్నారు. ఐఎస్ఎస్‌తో.. నాసా క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ కూడా విజయవంతమైంది. దాదాపు 300 రోజుల తర్వాత ఆవిడ తిరిగి వచ్చారు గతేడాది అంతరిక్షంలోకి వెళ్లిన సునీత విలియమ్స్.. దాదాపు 300 రోజుల తర్వాత దివి నుంచి భువికి తిరిగిరానున్నారు. ఆమె రాక కోసం.. ఈ భూగోళమంతా ఎదురుచూస్తోంది. ఆవిడని తిరిగి రప్పించేందుకు.. నాసా చేపట్టిన క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ సైతం విజయవంతమైంది. అస్ట్రోనాట్స్.. కొత్త క్రూకు వెల్‌కమ్ చెప్పారు. ప్రస్తుతం ఎాలో 11 మంది అస్ట్రోనాట్స్ ఉన్నారు. 2 రోజుల పాటు హ్యాండోవర్ ప్రక్రియ పూర్తి కావడంతో బుధవారం సునీత విలియమ్స్.. భూమి మీదకు చేరుకున్నారు.సునీత విలియమ్స్.. అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారత సంతతి మహిళ. వ్యోమనౌకలో తలెత్తిన లోపాలతో.. ఆమె 9 నెలలుగా పైనే ఉండిపోయారు. గతేడాది జూన్ 5న సునీత అంతరిక్షంలోకి వెళ్లారు. తిరిగి అదే నెలలో భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. కానీ.. అది జరగలేదు. సునీత స్పేస్‌లోకి వెళ్లి.. 280 రోజులు దాటింది. భూకక్ష్యకు సుమారు 400 కిలోమీటర్ల ఎత్తున ఉన్న ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌కి.. సునీతను, ఆమె సహ వ్యోమగామి బుచ్ విల్మోర్‌ని.. బోయింగ్ స్టార్‌లైనర్ విజయవంతంగా తీసుకెళ్లింది.వారిని అక్కడ దించేసిన తర్వాత.. అది పనిచేయడం మానేసింది. నాసా టీమ్ భూమి మీద నుంచి స్టార్‌లైనర్‌కు చేసిన రిపేర్లు కూడా పనిచేయలేదు. అలా.. వారం రోజుల కోసం వెళ్లి.. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీత విలియమ్స్.. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ క్రూ-10 వ్యోమ నౌకను స్పేస్‌లోకి పంపారుసునీత స్పేస్ ఎపిసోడ్‌లో గమ్మత్తైన విషయం ఏమిటంటే.. స్టార్ లైనర్ స్పేస్ షిప్‌ని టెస్ట్ చేసేందుకు వెళ్లిన సునీత, విల్మోర్.. అదే స్టార్ లైనర్ పనిచేయకపోవడంతో.. అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు.. వాళ్లిద్దరూ క్షేమంగా భూమి మీదకు దిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోవడం వల్ల.. సునీత ఆరోగ్య కాస్త క్షీణించింది. ఆవిడ బరువు తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. అంతరిక్షంలో పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని.. అందువల్ల బలహీనంగా కనిపిస్తున్నారని చెబుతున్నారు. దీర్ఘకాలంలో అంతరిక్షంలో ఉన్నవారికి.. స్పేస్ ఎనీమియా వస్తుంది. మైక్రో గ్రావిటీకి గురై.. ఎర్ర రక్తకణాల క్షీణత ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే.. ఇప్పటివరకు రిలీజైన ప్రతి ఫోటోలో.. సునీత ఆత్మవిశ్వాసంతో.. చిరునవ్వుతో కనిపించారు.అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను ఎలాగైనా భూమిపైకి తీసుకురావాలని నాసా విశ్వ ప్రయత్నాలు చేసింది. ప్రతిసారి ఏదో ఒక ఆటంకం ఏర్పడి.. పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టాక.. సునీతా విలియమ్స్, విల్మోర్‌ని.. భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను.. స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. దాంతో.. వారి రాకపై ఓ క్లారిటీ వచ్చింది. మార్చి 19న నాసా క్రూ-10 మిషన్ ద్వారా.. వాళ్లిద్దరూ తిరిగి భూమికి వచ్చారు.9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఎన్నో అనుమానాలని పటాపంచలు చేస్తూ.. సునీత, విల్మోర్ భూమిపై కాలు మోపనున్నారు. సునీతా విలియమ్స్ భారతీయ మూలాలున్న మహిళ. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి ఉర్సులిన్ స్లోవేనియన్ మహిళ. సునీత అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి. కానీ.. ఆవిడ గతంలో ఎప్పుడూ ఇన్ని రోజుల పాటు అంతరిక్షంలో ఉండలేదు. ఇప్పుడు ఆవిడ క్షేమంగా భూమిపైకి తిరిగి రావాలని అంతా కోరుకుంటున్నారు.

ఎంత ఎత్తుకు ఎదిగినా.. మూలాల్ని మర్చిపోవద్దంటారు. ఈ విషయంలో.. సునీత విలియమ్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. భారతీయ మూలాలున్న ఆమె.. మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను మర్చిపోలేదు. అంతరిక్షంలోకి వెళ్లినా.. భారతీయత గొప్పదనాన్ని చాటారు. ఇండియన్ యూత్‌కు.. స్ఫూర్తిగా నిలిచారు.అమెరికాలో పుట్టి పెరిగినా.. సునీతా విలియమ్స్ ఎప్పుడూ తన సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోలేదు. ప్రతి మిషన్‌లో.. ఆమె తన భారతీయతని చాటే ప్రయత్నం చేసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కి భగవద్గీతను తీసుకెళ్లినా.. స్పేస్‌లోనే దీపావళిని జరుపుకున్నా.. ఆమె తన భారతీయ వారసత్వం పట్ల ఉన్న గౌరవాన్ని.. అనేక విధాలు ప్రదర్శించారు. బోయింగ్ స్టార్‌లైనర్‌లో అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు.. సమోసాలను తీసుకెళ్లారు.తనకెంతో ఇష్టమైన భారతీయ వంటకాల పట్ల.. ఆమెకున్న ప్రేమను వ్యక్తం చేశారు. అంతరిక్షంలో సునీతకు మరపురాని అనుభవం ఏదైనా ఉందంటే.. స్పేస్ స్టేషన్‌లో దీపావళి జరుపుకోవడమే. భారత్ నుంచి వలసెళ్లిన తన తండ్రిని గుర్తు చేసుకుంటూ.. దీపావళి జరుపుకున్నారు. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో దీపావళిని జరుపుకోవడం వల్ల.. భారతీయ వారసత్వంతో ఆమెకున్న కనెక్షన్ ఎంత గొప్పదో అందరికీ అర్థమైంది. సాంస్కృతిక మూలాల్ని.. ఆమె ఎప్పటికీ మర్చిపోదనే విషయం.. అప్పుడే తెలిసింది.సునీతా విలియమ్స్.. తన జీవితంలో ముఖ్యమైన మార్గదర్శకాలుగా ఉన్న భగవద్గీతని సైతం అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. అందులోని బోధనలు.. ఆమెకు బలాన్ని, ఓదార్పును అందించాయని తెలిపారు. స్పేస్ స్టేషన్‌లో.. ఈ పవిత్ర గ్రంథాలు ఆమెకు శాంతిని చేకూర్చాయి. విశ్వంలోని సుదూర ప్రాంతాల్లోనూ లోతుగా పాతుకుపోయిన ఆధ్యాత్మికత.. ఎలాంటి మార్గదర్శకత్వాన్ని అందించగలదో సునీత చూపించారు. తన కెరీర్ అంతటా.. సునీత ఎంతోమంది భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమె సక్సెస్ స్టోరీ.. చాలా మందికి సైన్స్, టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనల్లో కెరీర్ కొనసాగించేందుకు ప్రేరణనిచ్చింది. యువత.. తమని తాము బలంగా నమ్మలని.. అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ప్రోత్సహించారు. సునీత జర్నీ.. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అంకితభావం, కృషితో.. ఏదైనా సాధ్యమేనని నిరూపిస్తుంది.సునీత.. తన అంతరిక్ష ప్రయాణంలో.. వినాయకుడి విగ్రహాన్ని కూడా తీసుకెళ్లారు. గణపతి తన జీవితంలో మార్గదర్శిగా ఎలా ఉన్నాడో.. ఆమె వివరించారు. గణేశుడిని అంతరిక్షంలోకి తీసుకెళ్లడం ద్వారా.. సునీతా విలియమ్స్ తన భారతీయ మూలాలతో ఉన్న సంబంధాన్ని.. ఈ ప్రపంచానికి చాటి చెప్పింది. తన సంస్కృతి, ఆధ్యాత్మికతలో కొంత భాగాన్ని.. అంతరిక్షం దాకా మోసుకెళ్లింది. ఆమె ఎంత దూరం ప్రయాణించినా.. సాంస్కృతిక, ఆధ్యాత్మిక గుర్తింపు.. ఆమె ప్రయాణంలో ప్రధాన భాగంగా ఉందని తెలియజేసింది. ఈ చర్యలన్నింటితో.. భారతీయ వారసత్వంతో తనకున్న సంబంధాన్ని.. అంతరిక్షం నుంచి అందరికీ చాటి చెప్పింది సునీతా విలియమ్స్.

## టెస్లా అమ్మకానికి కార్లు సిద్ధం

ముంబై మార్చి 18, ప్రపంచ కుబేరుడు అయిన ఎలాన్ మస్క్ సంస్థ అయిన టెస్లా కంపెనీ కార్ల అమ్మకానికి భారత్ లో రంగం సిద్ధం అయింది. ఇందులో భాగంగా ఇప్పటికే ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని సుమారు 4వేల చదరపు అడుగులకు పైగా ఆస్తిని లీజుకు తీసుకుంది. ఇందులోనే టెస్లా కొత్త కార్ల షో రూం ప్రారంభించనుంది. ఈ షో రూం నెలవారీ అద్దె కోసం రూ.35,26,665 చెల్లిస్తుంది. కంపెనీ రూ. 2,11,59,990సెక్యూరిటీ డిపాజిట్ కూడా చెల్లించింది. ఈ నేపథ్యంలో టెస్లా ఇండియాలోకి ప్రవేశం అనేది లాంఛనం అని చెప్పవచ్చు.

దీంతో దీనికి సంబంధించి అన్ని సన్నాహాలు చేస్తుంది సంస్థ. తాజాగా ఇండియాలో రెండు ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల కోసం సర్టిఫికేషన్, హోమోలోగేషన్ ప్రక్రియను కూడా ప్రారంభించింది. దేశంలో కార్లను అమ్మే ముందు సర్టిఫికేషన్, హోమోలోగేషన్ ప్రక్రియ తప్పనిసరి.అందుకనే టెస్లా ఇండియా మోటార్ అండ్ ఎనర్జీ ప్రై.లిమిటెడ్ ఇండియాలో మోడల్ వై, మోడల్ 3 కార్ల హోమోలోగేషన్ ప్రక్రియ కోసం దరఖాస్తు చేసుకుంది.హోమోలోగేషన్ అనేది ఒక వాహనం రోడ్డు మీద ప్రయాణించడానికి యోగ్యమైనదని.. ఇండియాలో తయారు చేసిన లేదా దేశంలోకి ఇంపోర్ట్ చేసుకున్న అన్ని వాహనాలకు విధించిన నిబంధనలకు అనుగుణంగా ఉందని ధ్రువీకరించే ప్రక్రియ. కేంద్ర మోటారు వెహికల్ రూల్స్ కు అనుగుణంగా ఉద్గారం, సేఫ్టీ, రోడ్డు యోగ్యత పరంగా వెహికల్ ఇండియా మార్కెట్ అవసరాలకు సరిపోతుందని సదరు ప్రభుత్వ శాఖ నిర్ధారించాలి.ప్రపంచంలోనే భారత్ మూడో అతి పెద్ద కార్ల మార్కెట్. అమెరికాన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ట్రై చేస్తూనే ఉంది. దీనికి సంబంధించిన ఇరుపక్షాల మధ్య ఒప్పందాలు పూర్తయ్యాయి.కాబట్టి త్వరలోనే టెస్లా కార్లు మన దేశంలోకి అమ్మకానికి రాబోతున్నాయి. అయితే టెస్లా తయారీ ప్లాంట్ ఇండియాలో ప్రారంభిస్తారా?.. లేదా? అనే దానికి సంబంధించిన వివరాలు ప్రస్తుతానికి అందుబాటులో లేవు. ప్రస్తుతం అమెరికాలో టెస్లా చౌకైన కారు.. 'మోడల్ 3' ధర ఫ్యాక్టరీ స్థాయిలో దాదాపు 35,000 డాలర్లు (భారత మార్కెట్లో సుమారు రూ.30.4 లక్షలు). ఇండియాలో దిగుమతి సుంకాలను 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ వంటి అదనపు ఖర్చులతో కలిపి ఆన్-రోడ్ ధర 40,000 డాలర్లు లేదా దాదాపు రూ. 35నుంచి 40 లక్షలుగా తయారైంది. టెస్లా మోడల్ వై ధరలు రూ.70 లక్షల నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## పోలీసులు పై రాళ్ల దాడి చేసిన వైసీపీ కార్యకర్తలు

నందిగామ వైకాపా కార్యకర్తలు పోలీసులపై రాళ్ల దాడికి దిగారు. పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తిరునాళ్ళలో ఘటన జరిగింది. టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది.

పోలీస్ స్టేషన్ సెంటర్ లో వైసిపి ప్రభ బండ్లను ఎక్కువసేపు ఆపి, టిడిపి ఎడ్లబండ్ల ను పోలీసులు పంపడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యయంలో వైసీపీ కార్యకర్తలు పోలీసుల పై రాళ్లదాడి చేసారు. ఒక ఏఎస్ఐ, నలుగురు కానిస్టేబుల్స్ కి తీవ్ర గాయాలుఅయ్యాయి. గాయపడ్డ వారిని నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఒక్క ఆర్డర్ తో 41దేశాలకు షాక్ ఇచ్చిన ట్రంప్.



న్యూఢిల్లీ, మార్చి 18, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారం చేపట్టిన తర్వాత దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రభుత్వం త్వరలో 41 దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించాలని పరిశీలిస్తోంది. పదుల కొద్ది దేశాల పౌరుల పై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉన్నట్లు ఇంటర్నల్ మెమో డజన్ల కొద్దీ దేశాల పౌరులపై ప్రయాణ నిషేధం విధించే అవకాశం ఉన్నట్లు తన నివేదికలో తెలిపింది.ఇందుకు సంబంధించి ఇంటర్నల్ మెమో ఒకటి బయటికొచ్చింది. ఈ మెమోరాండంలో 41 దేశాల లిస్ట్ ఉంటుంది.ఈ దేశాలన్నింటినీ మూడు వేర్వేరు గ్రూపులుగా విభజించారు. ఈ జాబితాలో పాకిస్తాన్ పేరు కూడా ఉంది. ఇందువల్ల పాక్ పౌరులు ఇక మీదట అమెరికాలో అడుగు పెట్టలేరు. ఫస్ట్ గ్రూపులో 10 దేశాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తర కొరియా. ఈ దేశాల పౌరులకు వీసాలు పూర్తిగా బ్యాన్ చేయనున్నారు.రెండో గ్రూపులో ఐదు దేశాలు ఉన్నాయి: ఎరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్. ఈ దేశాలు పాక్షిక నిషేధాన్ని ఎదుర్కోనున్నాయి. ఇది టూరిజం, స్టూడెంట్ వీసాలతో పాటు ఇతర వలస వీసాలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో మినహాయింపులు ఉండవచ్చు.మూడో గ్రూపులో బెలారస్, పాకిస్తాన్, తుర్క్మెనిస్తాన్ వంటి దేశాలు సహా 26 దేశాలు ఉన్నాయి. ఈ దేశాల పౌరులకు వీసాలు జారీ చేయడంపై పాక్షిక నిషేధం ఉండనుంది. అయితే, ఈ దేశాలకు 60 రోజుల్లోపు భద్రతా లోపాలను తొలగించే అవకాశం ఇవ్వనున్నాయి.ఈ జాబితాలో మార్పులు సాధ్యమేనని ఓ అమెరికన్ అధికారి తెలిపారు. అంటే ఇంకా కొన్ని కొత్త దేశాలను యాడ్ చేయవచ్చు.. లేకపోతే కొన్ని దేశాలను తొలగించవచ్చు. ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాతే తుది జాబితా రిలీజ్ అవుతుంది.ట్రంప్ పరిపాలన వీసా ఆంక్షలు విధిస్తే అదేమీ కొత్త విధానం కాదు. తన మొదటి టర్మ్ లో డొనాల్డ్ ట్రంప్ ఏడు ముస్లిం మెజారిటీ దేశాల పౌరులపై ట్రావెల్ బ్యాన్ విధించారు. దీనిని 2018లో సుప్రీంకోర్టు సమర్థించింది. అధ్యక్షుడైన వెంటనే డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇది అమెరికాలోకి ఎంట్రీ ఇవ్వాలని అనుకునే విదేశీ పౌరుల భద్రతా తనిఖీలను మరింత కఠినతరం చేయాలని పిలుపునిచ్చింది.ఈ ఉత్తర్వు ప్రకారం మార్చి 21 నాటికి అనేక మంది క్యాబినెట్ సభ్యులను దేశాల జాబితాను సిద్ధం చేయాలని కోరారు. ఆ దేశాల పౌరులట్రావెల్ ను పాక్షికంగా లేదా పూర్తిగా నిషేధించాలని చూస్తున్నారు. స్క్రీనింగ్ ప్రక్రియలో తీవ్రమైన లోపాలు కనుగొన్న దేశాలను చేర్చడానికి ఇది ఉద్దేశించింది. ఇది కాకుండా అక్టోబర్ 2023లో ఇచ్చిన ప్రసంగంలో అమెరికా భద్రత దృష్ట్యా గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా, యెమెన్, ఇతర సున్నితమైన ప్రాంతాల నుండి వచ్చే ప్రజలను నిషేధిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ పట్టిన తొలిమహిళ మల్లు స్వరాజ్యం.

### -నేడు ఆమె వర్ధంతి



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, స్వాతంత్ర సమరయోధురాలు మల్లు స్వరాజ్యం.. ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని కర్విరాల కొత్తగూడెంలో ఓ భూస్వామ్య కుటుంబంలో 1931లో మల్లుస్వరాజ్యం జన్మించారు. వీరికి వందలాది ఎకరాల భూమి కలదు వీరిది భూస్వామ్య కుటుంబం. ఐదో తరగతి వరకే చదువుకున్న ఆమె.. తన సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి అడుగుజాడల్లో పోరాట పంథాలోకి వచ్చారు. 1945-48 మధ్య మహోజ్వలంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ చేతబట్టి ఎందరో మహిళలకు ప్రేరణగా నిలిచారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజల్ని కదిలించేలా సభలు నిర్వహించేవారు. ఆనాటి రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా బతుకమ్మ పాటలతో ఉగ్రూతలూగించే ఉపన్యాసాలతో మహిళల్ని చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె నైజాం సర్కార్‌కి వ్యతిరేకంగా పోరాడారు. దొరల దురహంకారంపై తన పాటలతో ప్రజలను చైతన్యపరిచారు. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో స్వరాజ్యం పనిచేశారు. సాయుధ పోరాటంలో తుపాకీ పట్టిన తొలిమహిళగా స్వరాజ్యం పేరుతెచ్చుకున్నారు. మహిళా కమాండర్‌గా పనిచేశారు. ఆమెను పట్టించిన వారికి నైజాం సర్కార్ పదివేల రివార్డు కూడా ప్రకటించింది. సాయుధ పోరాట కాలంలో మల్లు స్వరాజ్యంతో పాటు మూడువందల మంది మహిళలు మేజర్ జైపాల్ సింగ్ ఆధ్వర్యంలో సాయుధ శిక్షణ పొందారు. 75 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ, ప్రజాప్రస్థానంలో ఆమె రెండు సార్లు (1978, 1983లలో) తుంగతుర్తి శాసనసభ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మిర్యాలగూడ పార్లమెంటుకు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారు.అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలిగా అనేక మహిళా సమస్యలపై పోరాటాలు చేశారు. మల్లు స్వరాజ్యం భర్త మల్లు వెంకట నర్సింహారెడ్డి (వీఎన్ ) ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నల్లగొండ జిల్లా సీపీఎం కార్యదర్శిగా పనిచేశారు. ఆయన2004 డిసెంబర్ 4న మరణించారు. వీరికి ఒక కుమార్తె పాదూరి కరుణ, ఇద్దరు కుమారులు మల్లు గౌతంరెడ్డి (వైద్యుడు), మల్లు నాగార్జున రెడ్డి (న్యాయవాది) ఉన్నారు. కుమార్తె భాజపాలో ఉండగా.. చిన్న కుమారుడు నాగార్జున రెడ్డి సూర్యాపేట జిల్లా సీపీఎం కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆమె ఆత్మకథ నా మాటే తుపాకీ టూటా (నా మాట ఒక బుల్లెట్) హైదరాబాద్ బుక్ ట్రస్ట్ 2019లో ప్రచురించింది. స్వరాజ్యం తన 91వ ఏట 19 మార్చి 2022న హైదరాబాద్‌లో బహుళ అవయవ వైఫల్యంతో మరణించింది. ఆమె శరీరం వైద్య పరిశోధన కోసం నల్గొండలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు దానం చేయబడింది.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

కాకినాడ డా.ఎన్టీఆర్ వైద్య సేవలో పనిచేస్తున్న ఫీల్డ్ లెవెల్ సిబ్బందికి ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని ఏపీ వైద్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బంగారు శ్రీ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వంచర్ల వీరభద్రరావు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి.. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డా. ఎన్టీఆర్ వైద్య సేవ ఫీల్డ్ సిబ్బందికి అంతర్గత ప్రమోషన్ కల్పించాలని.ఉద్యోగ వ్యక్తి మరణిస్తే కుటుంబ సభ్యులకు 15 లక్షలు ఎక్స్ గ్రేషియా, రిటైర్డ్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు... ఈనిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆరోగ్య మిత్రలు పాల్గొన్నారు...

# టీ కాంగ్రెస్ లో మీనాక్షి మార్క్...

## ఒక్కటిగా ప్రతిపక్షాలకు చుక్కలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 18,** తెలంగాణ కాంగ్రెస్ అంటేనే తలోదారి అనే చర్చ ఉంటుంది. కానీ హస్తం పార్టీలో సడెన్ ఛేంజెస్ కనిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు ఎవరికి వారే అన్నట్లు వ్యవహరించిన మంత్రులు..రూట్ మార్చినట్లు టాక్ వినిపిస్తోంది. మంత్రివర్గంలో విభేదాలున్నాయని, సీఎం రేవంత్ రెడ్డికి కొందరు మంత్రులకు పడటం లేదన్న చర్చ ఉండేది. క్యాబినెట్‌లో కొంతమంది మంత్రులు తనకు సహకరించడం లేదని పార్టీ అంతర్గత సమావేశాల్లో స్వయంగా రేవంత్ రెడ్డి వాపోయిన సందర్భాలున్నాయి.ఇలా మంత్రివర్గంలో గ్యాప్..అసెంబ్లీలోనూ కొట్టొచ్చినట్లు కనిపించేంది. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలతో దాడికి దిగినా..మంత్రులు పెద్దగా పట్టనట్లు ఉంటూ వచ్చారు. తమ తమ శాఖలకు సంబంధించిన అంశం వస్తే తప్ప మిగతా సందర్భాల్లో పెద్దగా రెస్పాండ్ అయ్యే వారు కాదు. ప్రతీ దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పుకోవాల్సి వచ్చేది.ఇప్పుడు బడ్జెట్ సమావేశాలను గమనిస్తే పరిస్థితిలో మార్పు వచ్చినట్లు చర్చ జరుగుతోంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్‌లో చాలా ఛేంజెస్ వచ్చాయన్న టాక్ వినిపిస్తోంది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యల విషయంలో ఇది స్పష్టంగా కనిపించింది. సభలో ఉన్న మంత్రులు, ఇతర సభ్యులంతా ఏకతాటిపైకి వచ్చి స్పీడ్‌గా నిర్ణయాలు తీసుకున్నారు.ఆ తర్వాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సమయంలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శలకు అధికార పక్షం నుంచి దీటుగానే సమాధానం వచ్చింది. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలేవీ చేయడం లేదన్న బీఆర్ఎస్ విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సుదీర్ఘంగా సమాధానం ఇచ్చి బీఆర్ఎస్‌ను సైలెంట్ చేసే ప్రయత్నం చేశారు.ఇక మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా బీఆర్ఎస్ విమర్శలకు దీటుగా సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. బీసీ కులగణనపై ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు. ఇక కృష్ణా జలాల వివాదంపై ప్రతిపక్షాల విమర్శలపై కూడా సీరియస్ గానే రియాక్ట్ అయ్యారు ఉత్తమ్. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటే కేసీఆర్, హరీష్ రావులే కారణమని ఆరోపించారు. పులిచింతల ప్రాజెక్టుతో తెలంగాణకు నష్టం లేదని చెప్పుకొచ్చారు ఉత్తమ్ కుమార్ రెడ్డి.

రెండు మూడు రోజులుగా అసెంబ్లీలో అధికార కాంగ్రెస్ పక్షం పైచేయి సాధించే పనిలో పడింది. అసెంబ్లీలో అధికార పార్టీ టీమ్ వర్క్ మొదలైందన్న మాటలు వినిపిస్తున్నాయి. పార్టీలో ఇది మంచి పరిణామమని చర్చించుకుంటున్నారు నేతలు. అయితే ఇందుకు ఢిల్లీ పెద్దల డైరెక్షనే కారణని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అసెంబ్లీలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య కోఆర్డినేషన్ మిస్ అవుతుందని కాంగ్రెస్ హైకమాండ్ గుర్తించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. సీఎంకు, మంత్రులకు మనస్పర్థలు, విభేదాలుంటే అంతర్గతంగా మాట్లాడుకోవాలని, కానీ ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చేలా ప్రవర్తించొద్దని గట్టిగానే చెప్పినట్లు సమాచారం.అసెంబ్లీలో పక్కా కోఆర్డినేషన్‌తో కలిసికట్టుగా ప్రతిపక్షాలను ఎదుర్కోవాలని దిశానిర్ధేశం చేసినట్లు చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లో అధికార

# రేవంత్ ఆగ్రహం వెనుక... ఏంటీ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 18,** మీ జర్నలిస్టు సంఘాలను నేను అడుగుతా ఉన్న. ఎవరు జర్నలిస్టో మీరే చెప్పండి. జాబితాలు తయారు చేయండి. ప్రభుత్వానికి అందించండి. మీ జాబితాలో లేని వ్యక్తులు ఎవరైనా జర్నలిస్టులమని చెబితే కఠిన చర్యలు తీసుకుంటాం. బట్టలిప్పి నడిబజార్లో నిలబెడతాం" ఇవీ శనివారం నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు.అధికారాన్ని కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాను మరింతగా బలోపేతం చేసింది. మెజారిటీ యూట్యూబ్ ఛానల్స్ ను భారత రాష్ట్ర సమితి హైర్ చేసుకుంది. పలు వెబ్ సైట్ లను కూడా నిర్వహిస్తోంది. యూట్యూబ్ ఛానల్స్, వెబ్ సైట్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలను ప్రసారం చేస్తున్నాయి. అయితే ఇవి ఒక పరిధి వరకు ఉంటే బాగానే ఉండేది. కానీ జర్నలిజ ముసుగులో.. ఒక పార్టీకి డబ్బా కొట్టుకుంటూ.. చేస్తున్న వ్యవహారం ఏవగింపుగా మారింది. ఫలితంగా సోషల్ మీడియాను నియంత్రించాలనే డిమాండ్ తెరపైకి వస్తోందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ వరంగల్ సభలో వేగంగా మీడియాను తొక్కేస్తా అని మాటలు మాట్లాడారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అసలు జర్నలిస్టులు ఎవరో చెప్పాలని జర్నలిస్టు సంఘాలను అడుగుతున్నారు. దీనిని బట్టి పాత్రికేయం ముసుగులో ఎంతటి విద్వేషం ప్రసారం అవుతుందో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే అధికారంలో ఉన్న వాళ్లకు ఈ నొప్పి తీవ్రత తెలియడంతో వారు స్వరం పెంచుతున్నారు. గతంలో కేసీఆర్.. ఇప్పుడు రేవంత్ రెడ్డి వ్యక్తులు మాత్రమే మారారు..మీడియాకు లక్ష్మణ రేఖ కచ్చితంగా ఉండాలి. ఇటీవల మోహన్ బాబు కుటుంబంలో జరిగిన వివాదంలో పాత్రికేయులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. జల్ పల్లి లో మోహన్ బాబు ఇంటి గేట్లు తీయడమే ఆలస్యం.. వెంటనే లోపలికి వెళ్లిపోయారు. దీంతో మోహన్ బాబు విచక్షణ కోల్పోయి ఓ విలేకరిని కొట్టాడు. ఈ విషయంలో మోహన్ బాబును సమర్థించడం లేదు.. అలాగని విలేకరిని వెనకేసుకు రావడం లేదు. ఆ విలేఖరి వార్త ముసుగులో ఒక సెలబ్రిటీ వ్యక్తిగత జీవితాన్ని బయటపెట్టాలని చూడడం అత్యంత దారుణం. ఎందుకంటే ఎవరికైనా సరే ఒక వ్యక్తిగత జీవితం అంటూ ఉంటుంది. అందులోకి ప్రవేశిస్తామంటే బయట వ్యక్తులకు ఇలాంటి సన్మానమే జరుగుతుంది. అది మోహన్ బాబు కావచ్చు.. కెసిఆర్ కావచ్చు.. రేవంత్ రెడ్డి కావచ్చు.. సోషల్ మీడియా ఉన్మాదం వల్ల పడుతున్న బాధ వారికి మాత్రమే తెలుసు. అయితే ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా.. అధికార పక్షంలో ఉన్నప్పుడు మరొక విధంగా వారు వ్యవహరించడమే విధి వై చిత్రి. ఇప్పుడిక సోషల్ మీడియాను నియంత్రించే అధికారం ప్రభుత్వాలకు లేదు. ఒకవేళ ఉన్నా నియంత్రణ అనేది సాధ్యం కాదు. ఎందుకంటే భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం ఒకరకంగా హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది. అలాంటప్పుడు కోరలు చాచిన సోషల్ మీడియాలో మార్పులు తీసుకురావడం పైనే ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. ఇక జర్నలిస్ట్ ను ప్రభుత్వం గుర్తించే విషయంలోనూ అనేక నిబంధనలు ఈసారి తెరపైకి రావచ్చు. ఎందుకంటే శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అంత పదునుగా ఉన్నాయి మరి. దీనిపై విధి విధానాలు చర్చించడానికి త్వరలోనే ముఖ్యమంత్రి జర్నలిస్టు సంఘాల పెద్దలతో భేటీ అయ్యే అవకాశం కొట్టి పారెయ్యలేనిది.

# 11మంది సెలబ్రెటీలపై కేసులు

**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి మార్చి 18,** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లపై కొరడా ఝుళిపించారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న 11మంది సెలబ్రిటీలపైన కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ కు మద్దతు తెలిపిన విష్ణుప్రియ, సుప్రిత, రీతూచౌదరితో పాటు హర్షసాయి, టేస్టింగ్ తేజ, ఇమ్రాన్ పైన కేసు నమోదు చేశారు పంజాగుట్ట పోలీసులుబెట్టింగ్ యాప్స్ కు సంబంధించి తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇప్పటికే ఐపీఎస్ అధికారి సజ్జనార్.. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారికి చాలా సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు సూచించారు.దాంతో బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న 11 మంది యూట్యూబర్లపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. విష్ణుప్రియ, సుప్రిత, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, టేస్టింగ్ తేజతో సహా 11మందిపై కేసు ఫైల్ చేశారు. వీరంతా సోషల్ మీడియా వేదికగా ప్రభావితం చేస్తున్నట్లు ఈ కేసులో పొందుపరిచారు. ఎఫ్ఐఆర్ లోనూ కీలక అంశాలను ప్రస్తావించారుకాగా, తాము కావాలని యాప్స్ ను ప్రమోట్ చేయలేదని, పొరపాటు జరిగిందని కొందరు సెలబ్రిటీలు క్షమాపణ కూడా చెప్పారు. సారీ చెబుతూ రీతూ చౌదరి ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఇది జరిగిన కొన్ని గంటలకే పోలీసులు షాక్ ఇచ్చారు. 11 మంది సెలబ్రిటీలపై యాక్షన్ తీసుకున్నారు పంజాగుట్ట పోలీసులు.బెట్టింగ్ యాప్స్ ద్వారా చాలా ఈజీగా, భారీగా డబ్బులు సంపాదించొచ్చని కొందరు యూట్యూబర్లు ప్రమోషన్లు చేస్తున్నారు. ఇది నిజమేనని నమ్మి యువత పెడదోవ పడుతోంది. బెట్టింగ్స్ యాప్స్ కారణంగా డబ్బులు పోగొట్టుకుంటున్నారు. అప్పులపాలైపోతున్నారు. డబ్బులు కట్టే పరిస్థితి లేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇప్పటివరకు ఎంతో మంది యువకులు ఇలా బెట్టింగ్ యాప్ లకు బలైపోయారు.

# భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలు హోండెలివరీ,

ఖమ్మం మార్చి 18, శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్లకు నేరుగా చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలను హోండెలివరీ చేసే పవిత్ర కార్యానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టింది.రాములోరి తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు వెబ్‌సైట్ లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు ఆర్టీసీ హోండెలివరీ చేస్తుంది.ప్రతి ఏటా శ్రీరామనవమి నాడు....భద్రాచలం సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు రాములోరి కల్యాణం కన్నులారా చూసేందుకు భద్రాద్రి వెళుంటారు. సీతారాముల కల్యాణం వీక్షించిన అనంతరం తలాంబ్రాలు ఇంటికి తెచ్చుకోవడం ఆనవాయితీ. అయితే భద్రాద్రి వెళ్లకపోయినా రాములోరి కల్యాణ తలంబ్రాలు పొందేందుకు టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ రాములోరి కల్యాణ తలంబ్రాలు హోండెలివరరీ చేస్తుంది.హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు.భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-69440069, 040-69440000ను సంప్రదించాలని సూచించారు.

దాతలకు ఉచితంగా టిక్కెట్లు

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం రామాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు. రాములోరి కల్యాణం, లోక కల్యాణంగా భావిస్తారు. ప్రతీయేటా భద్రాచలం దేవస్థానంలోని మిథిలా స్టేడియంలో జరిగే ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. ఈ క్రమంలో స్వామివారి కల్యాణం వీక్షించేందుకు టికెట్లకోసం భక్తులు పోటీ పడుతుంటారు. అయితే, ఈసారి దాతలకు ఉచితంగా రాములోరి కల్యాణం టికెట్లు ఇవ్వనున్నారు.ఈ సంవత్సరం ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా స్టేడియంలో సీతారాముల కల్యాణంను వైభవంగా నిర్వహించనున్నారు.

ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే, సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి రూ.50లక్షలకుపైగా విరాళాలు ఇచ్చిన భక్తులకు శ్రీరామనవమి సందర్భంగా (ఏప్రిల్ 6న) మిథిలా స్టేడియంలో జరిగే సీతారాముల కల్యాణంలో పాల్గొనేందుకు ఉచితంగా రెండు టిక్కెట్లు ఇస్తున్నట్లు ఈవో రమాదేవి తెలిపారు. వారికోసం ప్రత్యేకంగా ఒక సెక్టార్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అయితే, మార్చి 26లోపు రూ.50లక్షలకుపైగా విరాళాలు ఇచ్చిన భక్తులు దేవస్థానంలో లేఖను అందజేయాలని ఈవో సూచించారు.ఏప్రిల్ 6న రాములోరి కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 4 నుంచి 7వ తేదీ వరకు దేవస్థానం తరపున కాటేజీలు, గదులు ఇవ్వలేమని, బుకింగ్ ఉండదని, భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఈవో కోరారు. ఇదిలాఉంటే.. తెలంగాణ ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి మండా వెంకటేశ్వరరావు సీతారాముల కల్యాణానికి రూ.13వేల విలువైన 500 గ్రాముల ముత్యాల తలంబ్రాలను ఈవోకు అందజేశారు.

# అసెంబ్లీలో ఏం జరగబోతోంది...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 18,** కేసీఆర్ పాపాల చిట్టా అంతా బయటపెడుతారా. ఇది ఇంటర్వెల్ మాత్రమేనని 19, 20 తేదీల్లో జరిగే సమావేశాల్లో ఇంకా చెబుతానన్నారు. ఇక అప్పు వద్దు అప్పు చేసి పప్పుకూడా కూడా వద్దంటున్నారు సీఎం. ఆదాయం పెంచి పేదలకు పంచాలన్న ఆలోచనతోనే ఉన్నామని, అబద్ధాల పునాదులపై పాలన నడిపించదలుచుకోలేదంటున్నారు. . కౌంటర్ ఎటాక్ చేస్తానంటున్నారు. రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చూపిస్తానంటున్నారు. లెక్కలతో సహా వస్తానంటున్నారు. లెక్క తేల్చేస్తానంటున్నారు. సభలోనే తేల్చుకుందామంటున్నారు. నిజానిజాలు బయటపెడుదామంటున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో పాపాల చిట్టా విప్పుతానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో ఏం జరుగుతోంది? ఎలా డీకోడ్ చేస్తారన్న ఉత్కంఠ రాజకీయవర్గాల్లో పెరుగుతోంది.ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేస్తే చాలా మంది అదే నిజం అనుకుంటారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై ప్రభుత్వం ఇదే అభిప్రాయంతో ఉంది. అసత్యాలను, అర్ధ సత్యాలను తిప్పికొట్టేందుకు మాస్టర్ ప్లాన్ తో ఉంది. ఏ పని మొదలు పెట్టినా అందులో ఏదో ఒకటి తప్పు పట్టడం, తప్పు జరగకముందే జరుగుతాయని ప్రచారాలు చేయడాన్ని సీఎం రేవంత్ సీరియస్ గా తీసుకున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో, బయట ఇదే ఇష్యూను ప్రస్తావిస్తున్నారు. అందరి లెక్కలు ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ లెక్కలన్నీ సభలోనే తేల్చేస్తానంటున్నారు.పంటలు ఎండిపోతున్నాయని, 15 నెలల్లోనే విపరీతంగా అప్పులు చేశారని, మూసీ పునరుజ్జీవం పేరుతో దోపిడీకి తెరలేపుతున్నారని, ఫ్యూచర్ సిటీలో పేరుతో భూపందేరం నడుస్తోందని, ఒక్కటేమిటి ఇలా ఎన్నో అంశాలపై విపరీతంగా ప్రచారాలు చేస్తున్న పరిస్థితి. వీటికి ఎప్పటికప్పుడు కౌంటర్లు ఇస్తున్నా.. ప్రతిపక్షానికి డోస్ సరిపోవడం లేదని అధికార పక్షం అనుకుంటోంది. ఎగ్జాంపుల్ సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వడం వల్లే రబీ సాగు పెరిగిందని, గత రబీకన్నా ఎక్కువ సాగైందని వివరించాల్సిన పరిస్థితి. రబీలో 35 లక్షల ఎకరాల్లో వరి సాగైతే, ఈసారి 55 లక్షల ఎకరాలు సాగైందని చెబుతున్నారు. ప్రతి ప్రశ్నకు, ఆరోపణలకు ఓపికంగా సమాధానం, వివరణ ఇచ్చుకుంటూ ముందుకెళ్తున్నారు అధికార పార్టీ నేతలు. అయితే ఇలాగే వదిలేస్తే మ్యాటర్ చాలా దూరం వెళుతుందనుకుంటున్నారు. అందుకే అన్నిటికీ ఒకేసారి చెక్ పెట్టేలా రంగం రెడీ చేశారంటున్నారు.నిజానికి ప్రధాన ప్రతిపక్ష నేత అంటే బాధ్యత బాగానే ఉంటుంది. సభలోపల, బయట చాలానే వర్క్ ఉంటుంది. ప్రజా సమస్యలను ప్రస్తావించడం, ప్రభుత్వ నిర్ణయాలపై సలహాలు, సూచనలు చేయడం ఇలాంటి పరిస్థితి. సీన్ కట్ చేస్తే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ మాత్రం మళ్లీ ఫాంహౌజ్ కే పరిమితం అవుతున్నారు. బయటకు రావడం లేదు. ఇటీవల అసెంబ్లీకి ఒక్కరోజు హాజరై వెళ్లిపోయారు. అనర్హత వేటు పడకుండా జస్ట్ అటెండెన్స్ వేయించుకున్నారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ సభలో లేటెస్ట్ గా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూనే కేసీఆర్ అసెంబ్లీకి గత 15 నెలల్లో కేవలం రెండు రోజులే వచ్చి అటెండెన్స్ వేయించుని వెళ్లారన్నారు.ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ 57 లక్షల 84 వేల 124 రూపాయలు జీతభత్యాలు తీసుకున్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోం, వర్క్ ఫ్రమ్ ఫామ్ హౌస్ వంటిది ఏమైనా ఉందా? అని కౌంటర్ ఇచ్చారు.నిజానికి కేసీఆర్ ను అసెంబ్లీకి రప్పించాలని హైకోర్టులో పిల్ కూడా దాఖలైంది. ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలకు దూరంగా ఉండడం కరెక్ట్ కాదని, ఆయన్ను సభకు వచ్చేలా చూడాలంటూ ఇటీవలే పిటిషన్ వేశారు. ఇంకోవైపు 15 నెలల నుంచి కేసీఆర్ కు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని.. దాంతో ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని కాంగ్రెస్ నేతలు స్పీకర్ ను కలిసి కంప్లైంట్ కూడా ఇచ్చారు.అప్పులు భారీగా చేస్తున్నారన్న ప్రచారాలకు సీఎం రేవంత్ ఘాటుగానే రియాక్షన్ ఇచ్చారు. ఖుల్లం ఖుల్లాగా క్లారిఫై చేశారు. అటు ప్రతిపక్ష నేత కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులపైనా కౌంటర్ ఇచ్చారు. మరి రెండ్రోజుల్లో సీఎం సభలో ఏం తేల్చబోతున్నారు? ఆస్తుల లెక్కల్ని డీకోడ్ చేస్తారా? సీఎం బయటపెట్టబోయే కేసీఆర్ పాపాల చిట్టా ఏంటి? బీఆర్ఎస్ ను కౌంటర్లకు ఫుల్ స్టాప్ ఎలా పెట్టించబోతున్నారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది.ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పిన సీఎం రేవంత్.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి చెల్లించిన వడ్డీలతో సహా లెక్కలు క్లియర్ కట్ గా చెప్పేశారు. 2023 డిసెంబర్ 1 నాటికి అప్పులు 6,69,257 కోట్ల అప్పులు, చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 40,154 కోట్లు, ఇతర పెండింగ్ బిల్లులు 1,09,740 కోట్లు ఉన్నాయన్నారు. ఇవన్నీ కలిపితే మొత్తం అప్పులు 8,19,151 కోట్లు అయ్యాయన్నారు. ఇక తమ ప్రభుత్వం 1,53,359 కోట్ల అప్పులు చేసిందని, ఇందులో కేసీఆర్ చేసిపెట్టిన అప్పుకు 15 నెలల్లో చెల్లించింది 88,591 కోట్లు, వడ్డీలకు 64,768 వేల కోట్లు ఇచ్చామన్నారు. ఇవన్నీ పోతే తమ ప్రభుత్వం చేసిన అప్పు 4,682 కోట్లు మాత్రమే అని క్లారిఫికేషన్ ఇచ్చారు.సీఎం పదేపదే ఢిల్లీ వెళ్తున్నారంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. వాటికి కూడా సీఎం గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 15 నెలల్లో 32 సార్లు ఢిల్లీకి వెళ్లి మూడుసార్లు ప్రధాన మంత్రిని కలవడాన్ని గుర్తు చేస్తున్నారు. అటు ఫామ్ హౌస్ లో క్యాప్సికం పండిస్తే ఎకరాకు కోటి రూపాయల ఆదాయం వస్తుంటే.. అదే ఫార్ములా రైతులు, యూత్ కు చెప్పాలని సవాల్ చేస్తున్నారు సీఎం.తెలంగాణ ఆదాయాన్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామంటున్నారు సీఎంసో గ్రౌండ్ క్లియర్ గా ఉంది. మ్యాటర్ రెడీగా ఉంది. ఇప్పుడు వచ్చింది ఇంటర్వెల్ మాత్రమే. పిక్చర్ అబీ బాకీ హై అంటున్నారు సీఎం. కేసీఆర్ ఆస్తుల చిట్టాను బయటికి తెస్తారా? గత పదేళ్ల పాలనలో జరిగినవి మరింతగా సాక్షాలతో బయటపెడుతారా? మరి 19, 20 తేదీల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి అరెస్ట్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్టు చేసారు. మంగళవారం ఉదయం బీజేవైఎం కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి వచ్చారు. వారికి మద్దతు ప్రకటించేందుకు వచ్చిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసారు. మహేశ్వర రెడ్డి తో పాటు బీజేవైఎం కార్యకర్తలను అరెస్ట్ చేసారు. బీజేఎల్పీ నేత ను బోయినిపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రభుత్వం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని వేలం వేస్తున్న తీరును నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి జరిగింది.

# ఆడపిల్లకు స్కూటీలు ఇవ్వాలి

**హైదరాబాద ప్రజాబలం ప్రతినిధ్** శాసనమండలి లో ప్రతిపక్ష నేత మధుసూదన చారి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి. మాట తప్పడం , మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీ నైజం. అన్ని వర్గాలను వంచించినట్టు విద్యార్థులను మోసం చేశారు. స్టేషన్ ఘన్పుర్ సభలో మేం ఇచ్చిన హామీలు అమలు చేయలేమని చేతులెత్తేసింది కాంగ్రెస్ పార్టీ. డిగ్రీ, ఆపై చదివే విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు సమీక్షించుకోండి. దేశంలో అనేక పార్టీలు అనేక హామీలు ఇస్తాయి..కానీ చెప్పని హామీలు సైతం అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ది మాత్రమే. ఇచ్చిన హామీలు అమలు చేయండి లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. కేసిఆర్ ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. మళ్ళీ సమస్యలకు కేంద్రంగా తెలంగాణ మారుతుంది. ఆడపిల్లలకు వెంటనే స్కూటీలు ఇవ్వాలని అన్నారు.

# రేవంత్ ధైర్యం ఏమిటీ

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిమార్చి 18,కొన్ని సందర్భాల్లో రాహుల్ గాంధీ ? రేవంత్ రెడ్డికి కాస్త గ్యాప్ ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికీ.. మిగతా సందర్భాల్లో పాలు, పంచదార లాగే సాగిపోతోంది. పార్టీపై రేవంత్ రెడ్డి ఒకరకంగా పూర్తిస్థాయిలో పట్టు సాధించారని చెప్పవచ్చు. కొన్ని శాఖల మీద మాత్రం ఇప్పటికి.. ఇద్దరు ముగ్గురు మంత్రుల మీద కూడా రేవంత్ రెడ్డి పెత్తనం సాధించలేకపోతున్నారు. ఇది ఒకరకంగా ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నప్పటికీ.. అధిష్టానం ఒత్తిడి వల్లే ఇదంతా జరుగుతోందని సమాచారం.. ఇక రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా దాదాపు ఏడాది పరిపాలనను పూర్తిచేసుకున్నారు. విజయవంతంగా రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పథకాల విషయంలో కొన్ని అమలు చేస్తున్నప్పటికీ.. మిగతా వాటికి సంబంధించి అమలు అంతంతమాత్రమే జరుగుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వంపై ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఆరోపణలు చేస్తోంది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ఇప్పుడు అమలు చేయడంలో విఫలమవుతున్నారని మండిపడుతోంది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు సంవత్సరాల నుంచి పరిపాలన సాగించలేరని.. వచ్చేసారి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా శనివారం స్పష్టత ఇచ్చారు..ఇప్పటికే ఏడాది పాటు పరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వచ్చేసారి జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని.. తను ముఖ్యమంత్రి అవుతానని నిండు శాసనసభ వేదికగా ప్రకటించారు. " అనుమానమే లేదు.. ఎంతో కష్టపడి ఇక్కడ దాకా వచ్చాను. నేరుగా ముఖ్యమంత్రి అయ్యాను. ఏడాదిపాటు పరిపాలన విజయవంతంగా పూర్తి చేశాను. ఇంకా నాలుగు సంవత్సరాల పాటు పరిపాలన సాగించాల్సి ఉంది. వచ్చే టర్మ్ కూడా నేనే ముఖ్యమంత్రి అవుతానని" రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనకు అంత కాన్ఫిడెన్స్ ఎక్కడిది? అనే ప్రశ్న తెలంగాణ రాజకీయాలలో వ్యక్తమౌతోంది. రేవంత్ రెడ్డి పై భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నప్పటికీ.. ప్రభుత్వపరంగా లోటుపాట్లు కనిపిస్తున్నప్పటికీ.. రెండోసారి కూడా ముఖ్యమంత్రి అవుతారని ప్రకటించడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. అయితే భారత రాష్ట్ర సమితి క్షేత్రస్థాయిలో బలం కోల్పోయిందని.. కాంగ్రెస్ పార్టీ బలాన్ని అలాగే ఉంచుకుందని.. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిందని.. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ మధ్యనే పోటీ ఉంటుందని.. అందువల్లే రేవంత్ రెడ్డి ఆ తరహా వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తన తరఫున అభ్యర్థిని పోటీలో దించలేదు. అందువల్లే రేవంత్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి.. తన నాయకత్వాన్ని అధిష్టానం ముందు ఉంచి.. ముఖ్యమంత్రి అవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ రెండవ సారి కూడా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే? తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి అయిన రెండవ వ్యక్తిగా రేవంత్ రెడ్డి నిలుస్తారు. ఎందుకంటే 2014, 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి విజయం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా కెసిఆర్ రెండుసార్లు ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలపాటు పరిపాలన సాగించారు.

## చైన్ స్నాచింగ్ గ్యాంగ్ ను అరెస్టు చేసిన పూతలపట్టు పోలీసులు



చిత్తూరు ఒంటరి మహిళ మెడలో బంగారు చైనులు చోరీలు, ద్విచక్రవాహనాల చోరీలు, ఆలయాలు మరియు ఇళ్ళలో చోరిలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను పూతలపట్టు పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితులనుంచి 35 లక్షల విలువ గల 316 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల 150 గ్రాముల వెండి వస్తువులు, రెండు ద్విచక్రవాహనాలు, ఒక టి.వి. స్వాదీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు హేమ చంద్ర పై సుమారు 60 కేసులు ఉన్నాయి. 20 వారెంట్ లు పెండింగ్ లో ఉన్నాయి.మరో నిందితుడు సురేష్ పై సుమారు 27 కేసులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.ఫిర్యాదు అందిన 10 రోజులలో నిందితులను అరెస్ట్ చేసి 35 లక్షల విలువ గల సొత్తును స్వాదీనం చేసుకొని రిమాండ్ కు తరలించిన పూతలపట్టు పోలీసులను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు అభినందించారు.

## పన్ను బకాయిల వసూలు కోసం అధికారుల వినూత్న నిరసన

చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధిచౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో మున్సిపాలిటీ బకాయిలు చెల్లించడం లేదని పెట్రోల్ బంక్ ముందు చౌటుప్పల్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది వినూత్న నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. : మున్సిపల్ టాక్స్ కలెక్షన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో మూడు సంవత్సరాలుగా రెండు లక్షల 74 వేల రూపాయల టాక్స్ చెల్లించలేదని మున్సిపల్ పరిధిలోని రషీద్ పెట్రోల్ బంక్ ముందు నిరసన వ్యక్తం చేసిన చౌటుప్పల్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్,మున్సిపల్ ప్రత్యేక అధికారి దీప... పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఎవరైనా ఇక మీదట మున్సిపల్ టాక్స్ లు సకాలంలో చెల్లించకుండ బకాయిలు ఎగవేత చేసే వారి షాపు లు, ఇంటి ముందు ఇలాగే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు..

## శ్యామలపై కేసులు పెట్టాలి

తిరుపతి బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల పై ఏపీ లోనూ కేసులు నమోదు చేయాలి. బెట్టింగ్ యాప్స్ బాధితులు రాష్ట్రంలో చాలామంది ఉన్నారు. శ్యామలపై హత్యా నేరము కింద కేసు నమోదు చేయాలని జనసేన నేత కిరణ్ రాయల్ అన్నారు. .శ్యామల వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధా, లేక బెట్టింగ్ యాప్స్ కు అధికార ప్రతినిధినా. శ్యామలను వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు.

## వడ దెబ్బ అవగాహన గురించిన బ్యానర్స్, పోస్టర్స్ ను ఆవిష్కరించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్

తిరుపతి, మార్చి 18 : ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలిపారు.బుదవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ నందు వడ దెబ్బ అవగాహన గురించిన బ్యానర్స్, పోస్టర్స్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆవిష్కరించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎండ వేళ ఇంటి పట్టునే ఉండాలని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని సూచించారు. ద్రవ పదార్థాలు, పళ్ళరసాలు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే అటువంటి వంటి వారిని చల్లటి ప్రదేశం లో ఉంచి వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ముఖ్యం గా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘ రోగాలతో బాధపడేవారు( హై రిస్కు) వడ దెబ్బ కు గురికాకుండా అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత కుమారి, డిప్యూటి డిఎమ్ హెచ్ఓ డాక్టర్ మురళీ కృష్ణ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మధు బాబు, ఎపిడెమి లాజిస్ట్ డాక్టర్ లావణ్య, డిప్యూటి డెమో కిరణ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామానికి చెందిన చెందిన కాంద్రపు అంజన్న (26) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు అంజన్న రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. అప్పటినుండి కుటుంబంలో చిన్న చిన్న గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల ఈ గొడవలు విషయంలో మృతుని భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారం రోజుల కిందట పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగింది. దీని తర్వాత మనస్తాపం చెందిన అంజన్న సోమవారం అర్ధరాత్రి తన ఇంట్లో ఎవరు లేని సమయంలో సెల్ఫీ తీసుకొని నా మరణానికి కారణం భార్య,అత్తమామలు మరియు కొంతమంది పెద్ద మనుషులు కారణం అని చెప్పి ఇంట్లో ఉరివేసుకున్నాడు. మృతునికి ఐదు రోజుల క్రితమే ఒక పాప జన్మించింది. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. దండేపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం..!

షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్
అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదంపై హర్షం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని ఢిల్లీకి ..
షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం



ఖరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం బీసీ కుల గణన చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన పూర్తి చేసి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టి బిల్లులు తీర్మానం ఆమోదించిన సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్
వీర్లపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శంకర్ మాట్లాడుతూ.. బీసీ కుల గణన బిల్లుతో రాజకీయ, విద్య, ఉపాధి రంగాలకు దొహదపడుతుందని బీసీ కుల గణన బిల్లు చారిత్రాత్మకమని ఆనందం వ్యక్తం చేశారు. బీసీ కుల గణన పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అదేవిధంగా సహకరించిన అఖిలపక్ష నాయకులకు కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వీలైనంత త్వరగా ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరకు వెళ్లి అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసైనా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించుకుందాం' అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చిన నేపథ్యంలో తమందరం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని ఢిల్లీకి పోతామన్నారు. ఏ వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను సాధిద్దామని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సాహసోపేతంగా బీసీ బిల్లును తెలంగాణ సభ్యులు ఆమోదింప చేశారని ఎన్ని రాజకీయ అవంతరాలు ఎదురైనా పట్టించుకోకుండా బీసీల అభ్యున్నతికి పాటుపడ్డారని గుర్తు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బిసి బిల్లును ఆమోదింప చేశామని ఇక తరువాయి ఢిల్లీకి వెళ్లి సత్ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈ బానిస బతుకులు వద్దని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

అసెంబ్లీలో ప్రస్తావిస్తా..

షాద్ నగర్ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో జీరో అవర్ లో ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో స్పష్టం చేశారు. ముఖ్యంగా కంసాన్పల్లి లో గల పశు వీర్య కేంద్రం అభివృద్ధి గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు 50 ఎకరాలకు పైగా స్థలం కేటాయించడం జరిగిందని, ఆ తర్వాత గత ప్రభుత్వం కొంత నిధులు కేటాయించారని అయినప్పటికీ పశువు వీరకేంద్రం వృధాగా పడి ఉందని ఇది అమల్లోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసెంబ్లీలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు.

త్వరగా ఆర్ఓబి పనులు పూర్తి చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని చెప్పారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం పూర్తి చర్యలు చేపట్టాలని కోరే విధంగా తాను అసెంబ్లీలో ప్రస్తావించబోతున్నట్లు తెలిపారు తనతో పాటు పెరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూడా ఈ అంశాన్ని లేవనెత్తేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. జీరో అవర్లో ఈ విషయాలను ప్రస్తావిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, చలివేంద్రం పల్లి రాజు, హరినాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కే చెన్నయ్య, మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, ఓబిసి చైర్మన్ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గంద్రతి బాలరాజు గౌడ్, రఘునాయక్, అగనూరు బస్వం, అనసూయ, నుశ్రత్ బేగం, సయ్యద్ ఖదీర్, ముబారక్, జంగారి రవి, నలమోని శ్రీధర్, కర్రోళ్ళ సురేందర్, శ్రీహరి గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాలను మరమ్మత్తులు చేపించకుంటే ఓసిని స్తంభింప చేస్తాం

-- ఆర్జి 2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్
-- మంగళవారం ఓసిపి త్రీ రిలే "ఏ" లో పర్యటన
--- సమస్యలను విన్నవించుకున్న కార్మికులు
యాజమాన్యం ఒప్పించి సమస్యలు పరిష్కరించుకుందాం

ఓపెన్ కాస్ట్ ల ద్వారా సింహభాగం ఉత్పత్తిని తీసుకుంటూ అందులో నడిచే యంత్రాలకు మరమ్మత్తులు చేపించకుండ, కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు,తక్షణమే యంత్రాలను మరమ్మత్తులు చేపించని యెడల ఓసిని స్తంభింప చేస్తామని ఐఎన్టియుసి ఆర్జి 2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ హెచ్చరించారు.




ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి కేంద్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్రమ్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఐ సంపత్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాలిగామ మల్లేష్, బ్రాంచ్ సెక్రెటరీలు కొంగర రవీందర్,ఆకుల రాజిరెడ్డిలతో కలిసి ఆయన మంగళవారం ఓసిపి త్రీ రిలే ఏ లోని పలు సెక్షన్ల కార్మికులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఉత్పత్తి మీద ఉన్న ధ్యాస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో లేదని ఆయన మండిపడ్డారు×బంగారు కత్తి అని మెడ కోసుకున్నట్టు, ఉత్పత్తి కోసం నా కార్మిక అన్నల ప్రాణాలను బలి తీసుకుంటారా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రాలు సరిగా ఉంటే ఉత్పత్తి సైతం రెట్టింపు అవుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాలు పెంచుతున్నారు తప్ప, నూతన యంత్రాలను అవసరమైన మేరకు తీసుకురావడం లేదన్నారు. ఓసిపి లో హాల్ రోడ్ల పరిస్థితి మరి దయనీయంగా ఉన్నాయన్నారు. నడుము నొప్పులతో కార్మికులు సతమతమవుతున్నారన్నారు. యజమాన్యం సమస్యలపై స్పందించకుండా ఇదే ధోరణిని అవలంబిస్తే,ఓసిపి త్రీ కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మంత్రి శ్రీధర్ బాబును, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్,మన డైనమిక్ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ను సైతం రంగంలోకి దింపి యాజమాన్యంను ఒప్పించి మన సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన కార్మికులకు భరోసనిచ్చారు ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు లింగమూర్తి, బ్రాంచ్ సెక్రెటరీ ఆకుల రాజిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చల్ల శ్రీనివాస్,మల్లికార్జున్. ముఖ్య నాయకులు గజ్జి ఓదెలు, శేషు కుమార్, రమేష్ రెడ్డి, లక్ష్మణరావు, శ్రీ శ్రీనివాస్, బిఎస్ రావు, ఎస్.కె నయీమ్, జి నర్సయ్య, ఎస్ చిన్నన్న,, బిల్లా శ్రీనివాస్ రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి, మండే ఓదెలు, పి లక్ష్మీనారాయణ, జి వెంకట్రామిరెడ్డి, ఎం రాజయ్య తో పాటు తదితర నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అసెంబ్లీ ప్రాంగణంలో అరుకు కాఫీ ప్రారంభోత్సవం




అమరావతి, అసెంబ్లీ ప్రాంగణంలో అరకు కాఫీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి , గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు రిబ్బన్ కట్ చేసి అరకు కాఫీ స్టాల్‌ను ప్రారంభించారు.అరకు ప్రాంతం నుంచి సేంద్రీయ విధానంలో ఉత్పత్తి చేసిన ఈ కాఫీ ప్రత్యేకమైన రుచిని కలిగి ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఇలాంటి ఉత్పత్తులను ప్రభుత్వ పరంగా మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కి, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు కి, గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి అరకు కాఫీని స్వయంగా అందజేశారు.



## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం –మల్లేశం,ప్రణవ

హుజురాబాద్:) రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు.

వసతులపై ఆరా తీశారు.1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని, హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు. ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్ లో పట్టిన గతే హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం పడుతుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం చేతకాక చేసేవారి మీద నిందలు వేస్తున్నడాని అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు.

జర్నలిస్టులపై కౌశిక్ రెడ్డిది కపట ప్రేమ

జర్నలిస్టుల గురించి కౌశిక్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని గతంలో హుజురాబాద్ లో రిపోర్టర్ ను బూతులు తిడుతూ కొట్టిన వీడియోలు రైతులను అధికారులను అన్న మాటలు సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి జర్నలిస్టు సంఘాలకు తెలుసు అని అన్నారు.

అభివృద్ధిపై సోయిలేని కౌశిక్ రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడంలేదని సకాలంలో పంచాల్సిన సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒక్క రోజు ముందు పంచితే లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.పేద ప్రజల కోసం ప్రభుత్వం,మేము ఆలోచిస్తే తన రాజకీయ లబ్ధికోసం పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఇది ప్రజలు గమనిస్తున్నార.

## కూటమి ప్రభుత్వం గ్రామ, వార్డు వాలంటీర్స్ వ్యవస్థను పునరుద్ధరించాలి

### గ్రామ, వార్డు వాలంటీర్ వ్యవస్థపై అసెంబ్లీలో మంత్రిలవ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి.




బద్వేలు గ్రామ,వార్డు సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని, వాలంటీర్స్ వ్యవస్థపై అసెంబ్లీలో సాంఘిక సంక్షేమం, సచివాలయం, వార్డు వాలంటీర్స్ వ్యవస్థలు శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీ గ్రామ వార్డు వాలంటీర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామ వార్డు వాలంటీర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి వెంకట్, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబులు సంయుక్తంగా మాట్లాడుతూ

ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని ఐదు వేలు ఇస్తున్న గౌరవ వేతనాన్ని పది వేలు చెల్లిస్తామని చంద్రబాబు గారు స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్న వాలంటీర్ల వ్యవస్థను పట్ల సరైన నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరిస్తారని ఆశతో ఎదురు చేసిన వాలంటీర్లను నిరాశ పరుస్తూ సాంఘిక సంక్షేమం, సచివాలయం, వార్డు వాలంటీర్స్ వ్యవస్థలో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి గత ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలని ఉత్తర్వులు ఇవ్వలేదని, వాలంటీర్స్ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విధుల్లో లేరని విధుల్లో ఉండి ఉంటే మా ప్రభుత్వం ఆలోచన చేసేదని చెప్పడం సరైనది కాదని ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో రెండు లక్షల అరవై వేల మంది విద్యావంతులైన యువత యువకులు వాలంటీర్లుగా తమ సేవలను గత ఐదేళ్లలో కొనసాగించారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం టిడిపి కూటమి ప్రభుత్వం వాలంటీర్స్ వ్యవస్థ పునరుద్ధరణ పై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లను వీధుల్లోకి నెట్టి నిరుద్యోగుల ఉసురు తగిలేలా చేసుకోవద్దని,తక్షణమే వాలంటీర్ల వ్యవస్థపై తగు నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న కాలంలో గ్రామ వార్డు వాలంటీర్ అందర్నీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఏపీ గ్రామ, వార్డు వాలంటీర్స్ యూనియన్ పట్టణ నాయకులు షేక్ షంషుద్దీన్ లు పాల్గొన్నారు.

## డెడికెటేడ్ కమిటి రిపోర్టు బయటపెట్టాలి

### బీసీ రిజర్వేషన్ల బిల్లు పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదు,వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారు అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదు, ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? బీసీ వర్గీకరణ కోసం మోడీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్ ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు, నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు, ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవని అన్నారు.

న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిమానం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే కేటాయించిన ప్రభుత్వం. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేదని అన్నారు.

మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23% ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27% బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50% జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15% మాత్రమే సంపద ఉంది. ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమనిఅన్నారు.

## పేద మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎల్ ఆర్ ఎస్ తో జేబులకు చిల్లు.**

**బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్: ఖమ్మం వెంకటేశం**

**కోహెడ ప్రనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ ఎస్ ప్రవేశ పెడితే గగ్గోలు పెట్టిన నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, నేడు అదే పాలసీని సీఎం గా అమలు చేస్తూ ప్రజలను దోచుకోవడం ఏమిటని?**

**బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం ప్రశ్నించారు.**

కోహెడలో పత్రిక సమావేశంలో ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్, పేరు మీద 1000 చెల్లించిన వారి ప్లాట్ల వద్దకు ఆరు నెలల నుండి రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఫోటో తీసి రిపోర్ట్ తయారు చేసి నేడు పంచాయతీ కార్యదర్శులతో ఒక్కో వ్యక్తి నుండి ఎల్ఆర్ ఎస్, పేరుమీద పిజు గుంటకు 10 వేల నుండి 20 వేల వరకు దండు కొంటున్నారు మరో విచిత్ర ఏమిటంటే కోహెడలో ఇంటి పర్మిషన్ తీసుకొన్న సమయంలో ఎల్ ఆర్ ఎస్, రెగ్యులేషన్ పేరుమీద లక్షల రూపాయలను ప్రభుత్వం దోచుకొన్న కుటుంబాలకు సైతం మళ్ళీ ఎల్ఆర్ ఎస్, పిజు చెల్లించాలని వేధించడం ఇదేనా ప్రజా ప్రభుత్వం అని మండి పడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి కుటుంబాలను పీడించి తీసుకొన్న డబ్బులను దోచుకోవడానికి ప్రజలు మీకు అధికారం కట్టబెట్టారా? లేక ప్రజలను ఉద్ధరించడానికి అధికారం ఇచ్చారా? గుర్తు పెట్టుకొని ప్రజల బాగుకోసం ఎల్ఆర్ఎస్, పేరుమీద దోచుకోవడం ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు లేనిపక్షంలో పెద్దఎత్తున బిజెపి నేతృత్వంలో ఉద్యమాలకు స్వీకారం చుట్టవలసి వస్తుందని అన్నారు ఎల్ఆర్ఎస్, పేరుమీద పంచాయతీ కార్యదర్శులు తరచు డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం ఆపాలని కోరారు.

## మైనర్ బాలికలతో వ్యభిచారం ముఠా గుట్టు రట్టు




**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి**వరంగల్ నగరంలో మైనర్ బాలికలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ముఠా గుట్టు రట్టయింది. కీలక నిందితురాలు ముస్కు లత వ్యభిచార ముఠా నిర్వహిస్తుంది. మైనర్ లతో వ్యభిచారం చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని మైనర్ సెక్స్ రాకెట్ ఏర్పాటు చేసేందుకు ఓ యువతితో ప్లాన్ వేసింది. తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ సహాయంతో యువతి మైనర్ బాలికను ట్రాప్ చేసింది. తన లవర్ తో కలిసి మైనర్ బాలికకు మద్యం, గంజాయికి అలవాటు చేసింది. ఆపై ముఠా నర్సంపేట తీసుకెళ్ళి అత్యాచారం చేసింది. ముఠాలో కీలక నిందితురాలు లత, నవ్యతో పాటు అబ్దుల్ అఫ్నాన్, శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ లను పోలీసులు అరెస్టు చేసారు. .

## ఆనందోత్సావాలతో వీడ్కోలు కార్యక్రమం

### – విద్యార్దులు చదువుపై శ్రద్ధ వహించాలి – వార్డెన్ తుల్జరంగౌడ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి(ప్రజాబలం) మార్చి18** వికారాబాద్ జిల్లామర్పల్లి: విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలు తొలిమెట్టు లాంటిదని ఎస్సీ సంక్షేమ వసతి గృహ వార్డెన్ తుల్జారామ్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ వసతి గృహంలో తొమ్మిదో వ తరగతి చదువుతున్న విద్యార్థులు పదో తరగతి విద్యార్థినుల కు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వార్డెన్ తుల్జారాం గౌడ్ మాట్లాడుతూ గతంలో చదువుకునేందుకు వీలు ఉండేది కాదని ఆర్థిక స్తోమత లేని వాళ్ళు చదువుకు దూరమయ్యారని ప్రభుత్వం వసతి గృహాలు ఏర్పాటు చేసి పేద విద్యార్థినీలకు ఎంతో ఆసరాగా నిలిచిందని వసతి గృహంలో విద్యార్థినిలకు అన్ని సౌకర్యాలు కల్పించి చేయూతగా నిలిచిందని ఆయన అన్నారు. విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై అత్యధిక మానుకులు సాధించి వసతి గృహానికి పేరు తేవాలని ఆయన కోరారు సుదీర్ఘకాలంలో వసతి గృహంలో విద్యానభ్యసించి నేడు విడిపోతున్న తరుణంలో విద్యార్థులను భావోద్వేగాలు గురయ్యారు. గతంలో వసతి గ్రామంలో జరిగిన సంఘటనను నెమరు వేసుకొని ఆనంద భాష్పాలు కార్చారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు చేసిన ఆటపాటలు అందరినీ అలరించాయి.

# దొంగతనం కేసులో నిందితురాలి రిమాండ్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 18 :** ఈనెల 16న లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరిరోడ్డుకు చెందిన కొత్త శ్యామల అనే మహిళ మెడలో బంగారు గొలుసు దొంగిలించిన నిందితురాలు సముద్రాల వసంత,తండ్రి శ్రీనివాస్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాందుకు తరలించడం జరిగింది.బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉండటం గమనించిన ఎదురు ఇంట్లో ఉండే నిందితురాలు వసంత ప్లాన్ ప్రకారం శ్యామల మెడలోని సుమారు 3 తులాల బంగారు పుస్తెలు తాడు లాక్కొని పరార్ అయ్యింది. బాధితురాలు శ్యామల పిర్యాదు మేరకు పారిపోయిన మహిళను అదుపులోకి తీసుకొని గొలుసు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించామని లక్షెట్టిపెట సిఐ అల్లం నరేందర్,ఎస్సై పి సత్తిష్ తెలుపారు.

# రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడిగా వంగపల్లి శ్రీనివాస్ రెడ్డి నియామకం




రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వంగపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో పార్టీ ఉనికి బలోపేతం చేయడానికి సమర్థవంతంగా సేవ చేయడానికి నైపుణ్యాలు మరియు అనుభవాన్ని ఉపయోగించుకొని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షునిగా పాత్రకు నేను కట్టుబడి ఉన్నానని శ్రీనివాస్ రెడ్డి అన్నారు పార్టీ దృష్టి సూత్రాలకు అంకితం చేయబడిన నేను బిజెపి అంకితభావంతో నేను పని చేస్తానని భరోసా ఇచ్చారు రాబోయే స్థానిక అసెంబ్లీ మరియు ఎన్నికల్లో అత్యుత్తమ ఫలితాలను అందించడానికి నేను కట్టుబడి ఉంటానని అన్నారు అనంతరం కిషన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు మా పార్టీ యొక్క బలం మరియు స్థితిస్థాపకతను ప్రదర్శిస్తాను అని వంగపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు..

శ్రీనివాస్ రెడ్డి గతంలో 1988 కౌన్సిలర్ గా 2009లో కార్పొరేటర్ మరియు 2016 లో బిజెపి టికెట్ తీసుకొని పోటీ చేశారు. క్రికెట్ టోర్నమెంట్లో రాష్ట్ర విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించారు శ్రీనివాస్ రెడ్డి స్పోర్ట్స్ కో హాటాలో ఉద్యోగం చేశారు 1990లో రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో పనిచేశారు.

# వర్షాకాలంలో ముంపుకు గురవుతున్న వినాయక్ నగర్.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 మార్చి 2025** మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట మంగళవారం రోజున వినాయక్ నగర్ కాలనీ ఫేస్ 1 ప్రజాభిప్రాయ సేకరణలో: పుప్పాలగుడ నుండి నార్సింగి వెళ్లె ప్రధాన రహదారి బిఆర్సి నుంచి వచ్చే వర్షపు నీరు, వేరే వైపు అల్కాపూర్ టౌన్షిప్ రహదారి నుండి వచ్చే వర్షపు నీరుతో పాటు రెండు పక్కల నుండీ బురద, చెత్తకుప్పలు మొత్తం కాలనీ చిట్ట చివరికి చేరి, మురుగు నీటి వ్యవస్థ సరిగా లేక పోవడంతో అట్టి నీరు ఇళ్లను ముంచెత్తు తున్నాయనీ, తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూన్నామని, అందుకు తగిన పరిష్కారం తలపెట్టమని తెలియ చేసినారు. అల్కాపూర్ టౌన్షిప్ నుండి వినాయక నగర్ ఫేస్ 2 దగ్గర ఉండే ప్రధాన రహదారిని కలిపే 100 అడుగుల రోడ్డు కొంతమేర అన్యాక్రాంతమై కోర్టులో కేసు నలుగు తోందని, ఈ సమస్య పరిష్కరించాల్సిన హెచ్.ఎం.డి.ఏ అధికారులు మౌనం వహించడం దారుణమని స్థానికులు వాపోయారు. మిగిలిన కొద్ది పాటి రహదారి ద్వారా వినాయక నగర్ కాలనీ ఫేస్ వన్ రోడ్డులో వెళ్లే వాహనదారు లందరికీ స్కూల్స్ మరియు ఆఫీసులు ప్రారంభ సమయం, మూసివేసే సమయాల్లో




తీవ్ర ట్రాఫిక్ రద్దీతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఎదుర్కొంటున్నామని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. పై విషయాలపై సదరు అధికారులు స్పందించి సాధ్యమైనంత త్వరగా ఉపశమనం కలిగించే విధంగా మసులు కోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదని సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, సంఘం శ్రీకాంత్, బండమీది మల్లేష్, దిలీప్, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి తది తరులు డిమాండ్ చేశారు.

# మల్లేష్ కుటుంబానికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 18:** ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పూర్వన్ష్ వర్మ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం నిరుపేదైన మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు 8000 వేల గల నిత్యవసర వస్తువులు అందించినట్లు మందమర్రి పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజు తెలిపారు. గత కొన్ని నెలలుగా మల్లేష్ అనే వ్యక్తి తన వృత్తి డ్రైవర్ చేసుకున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో గురికాగా ఆ సమాచారం కొంతమంది స్థానికులు మా ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం ఇవ్వడంతో

వెంటనే వారికి సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పూర్వాన్ష్ వర్మ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డీ జావిద్ పాషా, గోపాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కార్యాచరణ ప్రణాళిక, భూగర్భ జలమట్టం మెరుగుదల చర్యల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ రాజర్షి షా సమీక్ష




**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి: తేది:18.03.2025** అదిలాబాద్ జిల్లా మంగళవారంతాగునీటి కార్యాచరణ ప్రణాళిక, భూగర్భ జలమట్టం మెరుగుదల చర్యల పై సంబంధిత జడ్పీ సీఈఓ, DRDO, DPO, DLPO, JDA, DD భూగర్భ జలశాఖ, గ్రిడ్ ee, de, ae, ఎంపిడిఓ లు, ఎంపీవో లు, EC అధికారులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా సమావేశం ఏర్పాటు చేసి క్రిటికల్ హ్యాబిటేషన్, లపై సమావేశం నిర్వహించి మండలాల వారీగా ఉన్న త్రాగునీటి సమస్యల పై ఆరా తీశారు.

త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని , మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను పటిష్టం చేయాలని, లీకేజీలను వెంటనే సరిచేయాలి, బోర్లు, పంపుల మరమ్మతులు చేయాలని, నీటి వనరులను గుర్తించాలని పలు సూచనలు సలహాలు చేశారు.అలాగే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ముందస్తు చర్యలు:

మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పటిష్టం:

మిషన్ భగీరథ నీటి సరఫరాను పటిష్టంగా చేయాలి, నీటి సరఫరాలో గల లోపాలను సరిచేయాలి.

లీకేజీలు, మరమ్మతులు:

నీటి పైపుల లీకేజీలను వెంటనే సరిచేయాలి, బోర్లు, పంపుల మరమ్మతులు చేయాలి.

నీటి వనరుల గుర్తింపు:

స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను గుర్తించాలి.

అవగాహన కల్పన:

ప్రజలకు నీటిని సంరక్షించే అవసరం గురించి అవగాహన కల్పించాలి.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు:

నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ



ఏర్పాట్లు చేయాలి.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా: అత్యవసర సమయాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

సమీక్షలు:

నీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించాలి.

సకాలంలో నివేదికలు:

గ్రామాలు, మున్సిపాలిటీల్లో నీటి సమస్యను గుర్తించి వెంటనే నివేదిక అందించాలి.

నీటి సరఫరా ప్రణాళికలు:

ప్రతి గ్రామం, ప్రతి బస్తి, ప్రతి మున్సిపల్ వార్డులో త్రాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించుకోవాలి.

పటిష్టమైన చర్యలు:

నీటి లీకేజీ లను ఎప్పటికప్పుడు నియంత్రించేల పటిష్ట చర్యలు చేపట్టాలి.

బోర్లు, పంపుల మరమ్మతులు:

జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగు నీటి పంపులు, బోరు బావుల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.

అదిలాబాద్ రూరల్, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ, సిరికొండ,

బజార్ హత్నూరు లలోని క్రిటికల్ హాబిటేశన్ లలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పంప్ హౌస్, బోర్ వెల్స్, బావులు, మిషన్ భగీరథ పైప్ లైన్ లికేజీలను వెంటవెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

EGS మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA), ఇది గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన ఒక పథకం. నైపుణ్యం లేని పని చేయడానికి ముందుకు వచ్చే ప్రతి గ్రామీణ కుటుంబానికి, ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల పనిని హామీ ఇస్తుంది. ఈ సందర్భంగా వేసవిలో ఎండల తీవ్రత మరీ రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ఉదయం 6.00 గంటల నుండి 11.00 గంటల వరకు పనులు చేసేలా చర్యలు చేపట్టాలని drdo ను ఆదేశించారు.

ఉపాధి కూలీలకు పని ప్రదేశం లో రక్షణ కల్పించేందుకు ఉపాధి పథకంలో వాటర్ బెల్ విధానాన్ని అమలుచేయాలని, పనులకు హాజరయ్యే కూలీలకు గంటకోసారి నీళ్ళు త్రాగేలా పని ప్రదేశం లో ఏర్పాట్లు చేయాలని , నీడనిచ్చే షెడ్లు, ORS ప్యాకెట్స్, సరైన మందుల కిట్ అందుబాటులో ఉండాలని , వేసవి కాలం వెళ్ళేంతవరకు ఈ నాలుగు నెలలు పని ప్రదేశం లో వసతులు కల్పించాలని, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# బీసీ గురుకుల బ్యాక్ లాగ్ సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం. నర్సాపూర్ ఎం.జే.పి.టి. బీసీ వెల్ఫేర్ స్కూల్, కాలేజీ ఫర్ గర్ల్స్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి.



మెదక్ జిల్లా మార్చి, 18. ప్రజాబలం ప్రతినిధి :-జిల్లాలోని ఎంజేపీ మహాత్మ జ్యోతిబాపూలే, బీసీ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8, 9వ తరగతిలో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని నర్సాపూర్ ఎం.జే.పి.టి. బీసీ వెల్ఫేర్ స్కూల్, కాలేజీ ఫర్ గర్ల్స్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి (రావెల్లి) తెలిపారు. నర్సాపూర్ ఎం.జే.పి.టి. బీసీ వెల్ఫేర్ స్కూల్, కాలేజీ ఫర్ గర్ల్స్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి (రావెల్లి) మాట్లాడుతూ జిల్లాలోని బాలురు, బాలికల ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో 2025-26 సంవత్సరంలో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యా ర్థులు ఈనెల 31వ తేదీలోపు అన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 20వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ్ష పరీక్ష ఉంటుందని, మెరిట్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాజన్న సేవలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ జస్టిస్



**వేములవాడ, మార్చి-18(ప్రజాబలం నియోజకవర్గం ప్రతినిధి)** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్,రిటైర్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ , మంగళవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు వేద పండితులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం తర్వాత అర్చకులు ఆశీర్వదించగా ఈవో వినోద్ లడ్డు ప్రసాదం అందజేశారు.కోడె మొక్కులు సైతం చెల్లించుకోని సేవలో తరించారు.వారి వెంట ఆలయ ఏఈఓ శ్రీనివాస్,పర్యవేక్షకులు శ్రీకాంతాచారి,ఆలయ ఇన్స్పెక్టర్ నరేందర్,జూనియర్ అసిస్టెంట్ సింహాచారి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన శివ నూరి శోభన్ గౌడ్.



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** సెక్రెటరి లీగల్ సెల్ అథారిటీ, లీగల్ అఫైర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సీనియర్ సివిల్ కోర్టు మరియు జూనియర్ సివిల్ కోర్టు మెదక్ నందు ప్రభుత్వం తరఫున వాదించుటకు శివ నూరి శోభన్ గౌడ్ న్యాయవాదిగా నియామకం పత్రం తీసుకోవడం జరిగింది

ఈ సందర్భంగా శివ నూరి శోభన్ గౌడ్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గ ప్రజలు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 18**:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ఉపయోగించుకొని ఎస్సీ వర్గ ప్రజలు సమాజంలో మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుకొనెందుకు, ఆర్థిక ప్రయోజనాన్ని పొందేవిధంగా అవగాహన కల్పించాలని షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్ జిల్లా అధికారులను ఆదేశించారు.

మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు విచ్చేసిన షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్ కు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి జాతీయ కమీషన్ డైరెక్టరు జి.సునిల్ కుమార్ తో కలిసి కమీషన్ సభ్యులు వద్దెపల్లి రాంచందర్ హాజరయ్యారు. షెడ్యూల్డ్ కులాలకు హక్కుల పరిరక్షణ చట్టం, ఎస్సీలు నిరాదరణకు గురైన సందర్భంలో అనుసరించాల్సిన విధివిధానాలు, బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం కోసం రూపొందించిన చట్టాల అమలు తీరును కమీషన్ సభ్యులు శాఖల వారిగా సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ, వడ్డీ లేని రుణాల పథకాలు ఎస్సీ వర్గాలకు అందేలా ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ప్రభుత్వం అందించే ఎక్కువ సబ్సిడి రుణాల గురించి ఎస్సీ మహిళలకు అవగాహన కల్పించి పారద్శకత పాటిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా స్వయం ఉపాధి కై చిన్న కుటీర పరిశ్రమలు నెలకొలిపేందుకు ఔత్సాహిక యువతను ప్రేరేపించాలని సభ్యులు సూచించారు. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో విద్యార్థులకు



మెను చార్ట్ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా అని సభ్యులు అడిగి తెలుసుకున్నారు. సభ్యులు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందించే పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిపుల ద్వారా జిల్లాలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మెడిసిన్, ఇంజనీరింగ్ విద్యార్థులకు అందించే స్కాలర్ షిప్పులు ఆలస్యమైనట్లయితే విద్యార్థుల అడ్మిషన్ లలో ఇబ్బంది కలుగకుండా కాలేజీల యాజమాన్యానికి, స్కాలర్ షిప్ ద్వారా ఫీజు చెల్లిస్తామని లిఖితపూర్వకంగా లేఖలను అందజేయాలని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారికి సూచించారు. కేంద్రప్రభుత్వం అందించే పథకాల పై ప్రజలలో అవగాహన లేకుండా పోతుందని,ఈ పథకాల పై ప్రజలలో అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సభ్యులు సూచించారు. క్రమం తప్పకుండా బ్యాంకర్స్ మీటింగ్ నిర్వహించి లబ్దిదారులకు రుణాలు అందించే విధంగా లీడ్ బ్యాంక్ మేనేజరు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులలో కుల ధృవీకరణ సర్టిఫికెట్ లేనందువల్ల జాప్యం కలుగకుండా సంబంధిత తహాసీల్దారు ధృవీకరణ పత్రాలను త్వరితగతిన అందించాలని సూచించారు. అట్రాసిటి కేసులలో ఎఫ్ ఐ ఆర్ బుక్ చేసి బాధితులకు అందించే ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించి వారికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను సూచించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా మద్యం దుకాణాలు ఎస్సీ వర్గాలకు కేటాయించిన వాటిని ఎస్సీలకు మాత్రమే అందించాలని, వారు ఇతరులకు అమ్ముకుంటే వారి పై చర్యలు తీసుకోవాలని, ఎస్సీలకు కేటాయించిన వాటిని ఎస్సీలకే అందించేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారికి సభ్యులు సూచించారు. అంతకు ముందు జిల్లా లో అమలవుతున్న పథకాలలో ఎస్సీలకు అందించే వివరాల శాతాలను జాబితాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు కమీషన్ సభ్యులు వద్దెపల్లి రాంచందర్ కు వివరించారు. ముందుగా కమీషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్ పోలీసు వందనం స్వీకరించారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రాంచందర్, జాతీయ కమీషన్ డైరెక్టరు జి.సునిల్ కుమార్లను జిల్లా కలెక్టరు గౌతం శాలువ, మెమెంటోలతో సత్కరించారు.

ఈ సమావేశంలో మల్కాజ్గిరి, మెడ్చల్ డి సి పిలు పద్మజ, కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓలు శ్యాంప్రకాష్, ఉపేందర్ రెడ్డి, ఎసిపిలు, పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

## ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 18 :** మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరంగా ఉందని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు అక్రమ రవాణాకు గురవుతున్నారని అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని డి అర్ డి ఎ ఐకేపీ కార్యాలయంలో మానవ అక్రమ రవాణాపై ఈ యొక్క అక్రమ రావణ కి ముఖ్యంగా పేదరికమే కారణమని పేదరికం నిరక్ష రాస్యత కారణంగానే అక్రమ రవాణా జరుగు తుందని డిపిఎమ్ వేణుగోపాల్ అన్నారు,ఈ శిక్షణ కార్యక్రమం లో ఏపీఎం లక్ష్మి సీసీ లు లచ్చన్న సురేందర్ వసంత సుమలత రాజమని అకౌంటెంట్ వెంకటేష్, జమున వీవో లీడర్స్ వివోఏ లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## పాలాభిషేకం కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి మార్చి 18 (ప్రజాబలం)** మన దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ప్రభుత్వము బీసీల గురించి పట్టించుకోలేదని, దేశ చరిత్రలో ఎక్కడ ఎప్పుడు లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టబద్ధత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటించారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం నాడు అసెంబ్లీలో జరిగిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, బీసీ సంఘాల నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల క్రిందట రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం చేపట్టి, మేనిఫెస్టిలో ప్రకటించినట్లుగా 56.36% ఉన్న బీసీలకు విద్య ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి పూర్తిస్థాయిలో అమోధించి, ప్రతిపక్ష పార్టీలను అన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డికి బీసీలు రుణపడి ఉంటారని, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల ను అభివృద్ధి పరచే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు ఇదేవిధంగా పార్లమెంటులో ప్రతిపక్షాలు చిత్తశుద్ధితో బీసీ బిల్లును ఆమోదించేటట్లుగా కృషి చేయాలని పలికారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, బత్తుల వీరబాబు, రాయల నాగ శంకర్ తురకబిక్ష%శీ%, చల్ల వీరన్న, బండి ఉపేందర్ బండి వీరన్న, బొమ్మ గాని వెంకన్న మామిళ్ల నరసయ్య మేకల మహేష్ బాబు, మంజుల రామకృష్ణ దేరంగుల తిరపయ్య చింతల వెంకయ్య, మరియు తదితర బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులు ప్రథమ శ్రేణిలో రాణించేలా తీర్చిదిద్దాలి

## ఎం జె పి గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్ సి ఓ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 18 :** జిల్లాలో ఈ నేల 21 నుంచి జరగబో బోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులను తీర్చిదిద్దాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ గోపీచంద్ రాథోడ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల,కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రిన్సిపల్ ఛాంబర్ లోకి వెళ్లి పలు రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటికి ఇప్పటివరకు రాసిన ఇంటర్నల్ పరీక్షల్లో ఎంత శాతం మార్కులు సాధించారని వారి యొక్క మార్కుల పట్టికను పరిశీలించారు. వార్షిక పరీక్షలకు కూడా మరి రెండు రోజులు సమయం ఉన్నందున మరింత శ్రద్ధ వహించి వారిని చదివించాల్సిన అవసరం సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. ప్రతిరోజు విద్యార్థి ఏ పరీక్ష రాస్తాడో ఆ సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయుడు కచ్చితంగా ఏ అంశాల్లో ప్రశ్నలు వస్తాయో వాటిపైన అవగాహన కల్పించాలని తెలిపారు. ఇప్పటివరకు ఇంటర్ విద్యార్థులు పరీక్షలు మంచిగానే రాస్తున్నరని ఉపాధ్యాయులు తెలియజేశారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలోని రెండు, మూడు గురుకుల పాఠశాలలో 10 జీపీఏ సాధించే దిశగా విద్యార్థులు ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. మీరు కూడా విద్యార్థులను 10 జిపిఏ సాధించే విధంగా తీర్చి దిద్దినట్లుగా శ్రద్ధ చూపిన చూపించినట్లు తెలుస్తుందని అన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంసెట్,నీట్ కోచింగ్ లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో రాణించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ రోనాల్డ్ కిరణ్ తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 18 :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన మెటీరియల్ కంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి,జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, డిప్యూటీ ఈ.ఈ.లు,ఎ. ఈ.ఈ.లతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 43 కోట్ల రూపాయల వ్యయంతో మెటీరియల్ కంపోనెంట్ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు 22 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో సి.సి. రోడ్లు,గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాలు, పాఠశాలల ప్రహారీగోడలు, పశువుల పాకలు,మేకల షెడ్లు,ఇంకుడు గుంతలు, నర్సరీలు తదితర పనులు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2 వేల 50 పనులు మంజూరు కాగా ఇప్పటి వరకు 1 వేయి 617 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను ఈ నెల 20వ తేదీ లోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ ముసుగులో మోసం చేస్తున్న ముగ్గురుపై కేసు నమోదు పోలీస్ కమిషనర్



**ఖమ్మం మార్చి 18 (ప్రజాబలం బ్యూరో)** రియల్ ఎస్టేట్ ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ అమాయకుల నుండి లక్షల రూపాయల దోచుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై %జజూ% పోలీసులు కేసు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం అగ్రహారం ప్రాంతంలోని సర్వే నెంబరు 42/%E,42/EE% లో తమకు సంబంధం లేని పలు ప్లాట్ల పై తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి పలువురికి విక్రయించి మోసం చేసిన మానుకొండ శ్రీనివాస్ (ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట) తల్లాపల్లి రాజగిరి, (ఖమ్మం టౌన్) సిలివెరూ రవి (శ్రీనివాస్ నగర్ ఖమ్మం) ప్రాంతానికి చెందిన ఈ ముగ్గురు కలసి 5 లక్షల రూపాయల వరకు మోసం చేశారని, అదేవిధంగా మరో ఇద్దరు నుండి 25 లక్షల వరకు తీసుకొని మోసం చేశారని ఖమ్మం పార్శిబందం ప్రాంతానికి చెందిన వినుకొండ మరియన్న ఫిర్యాదు చేయడంతో సీసీయస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు విచారణ జరిపినట్లు తెలిపారు. ముఖ్యంగా భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత పత్రాలు సక్రమంగా వున్నది లేనిది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించుకోవాలని సూచించారు. ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూమి యాజమానలు ప్లాట్ల అభివృద్ధి పేరుతో ఫైనాన్సర్ల నుండి డబ్బు తీసుకొని ఫైనాన్సర్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అదే ప్లాట్లను మరొకరికి %GPA% చేసి డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు

# రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణతో ఉపాధి హామీ పనులు అమలు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**మండలంలో కనీసం 5 ఫామ్ పాండ్లు, 15 రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను నిర్మించాలి**

**గ్రామాలలో సామాజిక ఇంకుడు గుంతలు, డ్రైయిన్ నిర్మాణానికి చర్యలు**

**ఉపాధి హామీ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి మార్చి 18 (ప్రజాబలం)** ఖమ్మం రాబోయే 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ తో ఉపాధి హామీ పనులను జిల్లాలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన పనుల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో ట్రెంచ్, ఫీల్డ్ చానల్స్, చెరువు కాల్వల పూడిక తీత, మొదలగు పనులను రాబోయే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉపాధి హామీ క్రింద చేపట్టాలని, వీటి ద్వారా మన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు అటవీ భూములకు బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దొరకడంతో పాటు అటవీ భూముల సంరక్షణ, వివాదాలను తగ్గించేందుకు ఉపయోగపడుతుందని, అటవీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో ట్రెంచింగ్ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాల ని కలెక్టర్ అన్నారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు అటవీ ప్రాంతంలో వాటర్ అబ్జర్వింగ్ మొక్కల పెంపకం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ శాఖ క్రింద కొత్త పంట కాలువలు, ఫామ్ పాండ్ల ను గుర్తించి



ప్రతిపాదనలు అందిస్తే వెంటనే మంజూరు చేసి 24 గంటలలో పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు భూగర్భ జలాలు తగ్గిపోతున్న ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి తిరుమలాయపాలెం, వైరా, ఏన్కూర్, సింగరేణి మండలాలలో 15 చొప్పున రేయిన్ హార్వెస్టింగ్ పిట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదించి ఆసక్తి గల వారి పొలాల్లో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, మండలానికి కనీసం 5 ఫామ్ పాండ్లు ఏర్పాటు కావాలని అన్నారు జిల్లాలో హార్టికల్చర్ క్రింద పంటలను పెంచేందుకు కూడా ఉపాధి హామీ పథకం వినియోగించుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ క్రింద ట్రెంచింగ్ ఏర్పాటు మంజూరు చేసిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నీటిపారుదల శాఖ క్రింద ఫీల్డ్ చానల్స్, నీటి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు ప్రతి మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 20 స్థలాలు, హార్టికల్చర్ పరిధిలో 20 స్థలాలు , వ్యవసాయ శాఖ తరపున రెయిన్ హార్వెస్టింగ్ పిట్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మనం నేడు చేపట్టే కార్యాచరణ ద్వారా భవిష్యత్తులో భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీలలో అవసరమైన సామాజిక ఇంకుడు గుంతలు, డ్రైయిన్ నిర్మాణ పనులను గుర్తించాలని, వీటిని వెంటనే మంజూరు చేసి మూడు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కనీసం 40 గ్రామాలలో ఈ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు తిరుమలాయపాలెం మండలంలో అత్యధికంగా డెంగ్యూ కేసులు గతంలో నమోదయ్యాయని, రాబోయే కాలంలో ఇవి పునరావృతం కాకుండా ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని అన్నారు ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, డిఎల్పిఓ రాంబాబు, ఎంపిడీఓ లు, అటవీ, ఉద్యానవన శాఖ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కెఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆట వస్తువుల పంపిణీ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 18:**మందమర్రి మండలంలోని విలేజ్ రామకృష్ణాపూర్ లోని కేఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు కలకుంట్ల సందీప్ రావు పుట్టినరోజు సందర్భంగా గ్రామీణ యువకులకు క్రీడా సామాగ్రిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల యువకులకు అందించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడు ముందు ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల సత్యనారాయణ, జంజీరాల వెంకటేష్, రాము, బచ్చలి ప్రవీణ్, కుర్రే శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మెడికల్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ చెక్కుల అందజేత



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 18:**మందమరి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మెరిట్ స్కాలర్షిప్ చెక్కులను జనరల్ మేనేజర్ జి.దేవేందర్ విద్యార్థి యొక్క తండ్రికి అందజేశారు. కళ్యానిఖని గనిలో పని చేస్తున్న నూనె సాంబయ్య,(ఈ.పీ ఆపరేటర్) గారి కుమార్తె 1.నూనె పావని, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సిద్దిపేట లో ఎంబీబీఎస్ 4 వ సంవత్సరం , చదువుతున్న వీరికి, మరియు 2.నూనె జనని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్ణాటక సూరత్కల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న, ఇద్దరు కుమార్తెలకు పదివేల రూపాయలు చెక్కును అందించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ ఈ మెరిట్ స్కాలర్షిప్ ను అందజేస్తుందని తమ పిల్లలను ఉన్నత చదువులో దిశగా ప్రోత్సహించినందుకు తల్లి దండ్రులను జనరల్ మేనజర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,సీ.ఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ డిపెండెంట్ లకు కారుణ్య నియామక పత్రాలు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 18:మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ డిపెండెంట్లు 40 మందికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ గారు మాట్లాడుతు మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వార 1972 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.



ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై.పి.ఎం సత్య బోస్, రాజలింగు (ఒ.ఎస్), బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు ప్రకృతి ఆధారం ఎస్సార్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామకృష్ణ




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చి 18** ప్రకృతి, పర్యావరణం పైనే మానవ మనుగడ ఆధారపడి ఉందని కరీంనగర్ ఎస్సార్ఆర్ కళాశాల పిన్సిపాల్ డా.కె. రామకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ %&% పీజి కళాశాలలో తెలుగు, ఆంగ్లం విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ అధ్యక్షతన "భారతీయ సాహిత్యంలో పర్యావరణ పరికల్పన " ( ఈకో- ఫంక్షన్ ఇన్ ఇండియన్ లిటరేచర్) అనే అంశంపై మంగళవారం ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ స్థాయి సెమినార్ కు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సావనీర్ పుస్తకం ను ఆవిష్కరించారు. ఈ సెమినార్ కు వివిధ జిల్లాలకు చెందిన 82 మంది అధ్యాపకులు, ప్రొఫెసర్లు తమ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి లేకుండా మానవ మనుగడ కష్టమన్నారు. ప్రకృతి పర్యావరణం పై వందల సంఖ్యలో కవులు, రచయితలు రచనలు చేశారన్నారు. పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా చిప్కో, నర్మదా బచావో వంటి ప్రజా ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. పర్యావరణ విధ్వంసం ఎలా జరిగిందో కవులు, రచయితలు తమ రచనలలో ప్రతిభింబించారన్నారు. పర్యావరణ సమతౌల్యం లోపిస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదమన్నారు. ప్రకృతి వల్లే వర్షాలు కురిసి, పచ్చదనం ఏర్పడి, పంటలు పండుతున్నాయన్నారు. ప్రకృతిని ఆరాధించే సంస్కృతి గల గొప్పదేశం భారతదేశమన్నారు. పర్యావరణ లోపం వల్లనే అకస్మాత్తుగా ప్రకృతి వైపరీత్యాలు వస్తున్నాయని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల క్యాన్సర్ వంటి అనేక రోగాలు



వస్తున్నాయన్నారు. పచ్చదనం, పర్యావరణం పెంపొందించడానికి ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.రాజావిశ్వనాథం, హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. ఇందిరాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. శ్యామల, ఉమాకిరణ్, శ్రీనివాస్, అధ్యాపకులు డా.గణేష్, డా.రాజేంద్రం, కిరణ్ కుమార్, డా.రవి, పి.శ్రీనివాస్ రెడ్డి, డా. ఉమాదేవి, రాజకుమార్, అరుణ్ రాజ్, సాయికుమార్,

ప్రశాంత్, పలు కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com